APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

గుంటూరు | సంపుటి : 02 | సంచిక : 251 గురువారం 21- 05 - 2026 | పేజిలు : 4 | వెల. 2/-



**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

**రిపోర్టర్లు కావలెను**


క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


ఈ నెల 23 వ తేదీన అనగా శనివారం రోజున పల్నాడు జిల్లా క్రోసూరు మండలం లో క్రైమ్ కౌంటర్ దిన పత్రిక ఎడిటర్ మరియు CEO గారైన గౌరవ కటికల వర ప్రసాద్ గారి గృహం నందు జరుగనున్న వారి ప్రియతమ తండ్రి కీ. శే. కటికల నాగయ్య గారి పెద్ద ఖర్మ కార్యక్రమం జరుగును కావున పాత్రికేయులు అందరం ఈ కార్యక్రమానికి వచ్చి వారి కుటుంబాన్ని దర్శించి మీ వెనుక మేమున్నాము అని ధైర్యం చెప్పి వారికి వారి కుటుంబానికి ఓదార్పు అందిద్దాం మరియు కీ. శే. కటికల నాగయ్య గారి పవిత్ర ఆత్మకు నివాళులర్పిద్దాం.

**కష్ట కాలం లో వెంట వచ్చి నిలబడేవాడే నిజమైన స్నేహితుడు....**

# బలుసుపాడులో కార్డెన్ సెర్చ్ పాల్గొన్న డిఎస్పి హనుమంతురావు :





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం బలుసుపాడు గ్రామంలో పెదకూరపాడు ఎస్సై గిరిబాబు ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ బుధవారం నిర్వహించారు. ఈ సెర్చ్ ఆపరేషన్ కి సత్తనపల్లి డిఎస్పి మేదరమట్ల హనుమంతరావు సారధ్యం వహించారు. డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గ్రామమంతా జల్లెడ పట్టి అనధికారిక వాహనాలను మరణ ఆయుధాలను కనుగొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ గ్రామాలలో ప్రశాంత వాతావరణ ఉండాలని, గొడవలకు పోరాదని యువత మత్తు పదర్థాలకు అలవటై జీవితాలు నాశనం చేసుకోవద్దని నీతి వాక్యాలు బోధించారు. రాబోయే ఎలక్షన్ దృష్ట్యా కార్డెన్ సెర్చ్ లు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ ఆపరేషన్ లో నలుగురు సిఐలు పదిమంది ఎస్ఐలు 67 మంది పోలీస్ సిబ్బంది మొత్తంగా 82 మంది పాల్గొన్నారు.



గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349



## 2027 జనగణన వివరాలు నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, ఐ.ఏ.ఎస్

**తేది 20 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో రెడ్డి వర ప్రసాద్)** 2027 జనగణన వివరాలు నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ.ఏ.ఎస్. 2027 జనగణన (జవఅంబం) కార్యక్రమంలో భాగంగా మంగళవారం కలెక్టర్ బంగ్లా నందు జనాభా లెక్కల సేకరణకు వచ్చిన సిబ్బందికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తన కుటుంబానికి సంబంధించిన వివరాలను నమోదు చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియను ప్రతి కుటుంబం బాధ్యతగా తీసుకుని సరైన సమాచారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం రూపొందించే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు జనగణన సమాచారం ఎంతో కీలకమని తెలిపారు. జనాభా లెక్కల సేకరణలో పాల్గొనే సిబ్బంది నిబంధనలకు అనుగుణంగా ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని, ప్రజలు కూడా సహకరించాలని జిల్లా కలెక్టర్ చూచించారు.

## ఐ హెచ్ఆర్ఎఫ్ బాపట్ల జిల్లా చైర్మన్ గా. షేక్ ఖాజావలి



**క్రైమ్ కౌంటర్ న్యూస్ : కర్నూలు** అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ బాపట్ల జిల్లా చైర్మన్ గా బాపట్ల జిల్లా వేటపాలెం మండలం వేటపాలెం గ్రామానికి చెందిన ఖాజావలి గారు ఎంపికైనరని ఐ హెచ్ఆర్ఎఫ్ నేషనల్ చైర్మన్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది కొంగరి అనిల్ కుమార్ గారు ఐ హెచ్ఆర్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీ నుండి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారని సంస్థ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్. కంబగిరి స్వామి గారు కర్నూలు ఐ హెచ్ఆర్ఎఫ్ కార్యాలయంలో బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం నూతనంగా నియమితులైన షేక్ ఖాజావలి గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని చట్టాలను అవగాహన కల్పిస్తూ కుల మత జాతి వర్ణ లింగ బేధాలు లేకుండా సమాన హక్కులతో స్వేచ్ఛగా జీవించాలని అందరికి న్యాయం జరిగేలా జాతీయ మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని విధులు నిర్వహిస్తామని తెలిపారు

## ప్రధానమంత్రి పిలుపు పై ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వినూత్నం గా ఎలక్ట్రిక్ స్కూటర్ పై బాపట్ల ఎమ్మెల్యే ప్రయాణం




**తేది 20 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో రెడ్డి వర ప్రసాద్)** ఇంధన పొదుపులో బాపట్ల ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారి వినూత్న అడుగు! దేశంలో ఇంధన పొదుపును ప్రోత్సహించాలని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన పిలుపునకు బాపట్ల , ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు మద్దతుగా నిలిచారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలనే అవగాహన కల్పిస్తూ... ఆయన ఈరోజు నియోజకవర్గంలో నిర్వహించిన పలు అధికారిక కార్యక్రమాలకు స్వయంగా ఎలక్ట్రిక్ స్కూటర్ పై ప్రయాణించారు. సమాజంలో మార్పు కోసం ఒక ప్రజాప్రతినిధిగా ఆయన చూపిన ఈ చొరవ, ఆదర్శవంతమైన నడక అందరినీ ఆకట్టుకుంటోంది. ఇంధనం వినియోగం పై అవగాహన ను కల్పిస్తూ ప్రజలు గ్రహించాలని మరియు అనవసరమైన ఖర్చులు తగ్గించుకోవాలని కోరారు.

# వికలాంగురాలి ఆవేదన..

## రూ.6 వేల కోసం ఏడేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు!




**తేది 20 మే 2026 . (క్రైమ్ కౌంటర్)** తునిలో వికలాంగురాలి ఆవేదన.. రూ.6 వేల కోసం ఏడేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు!ఎమ్మెల్యేలు మారినా.. ప్రభుత్వాలు మారినా సమస్యకు పరిష్కారం శూన్యం.. టెక్నికల్ కారణాల పేరుతో నిర్లక్ష్యమా?

తుని పట్టణానికి చెందిన ఓ వికలాంగ మహిళ గత ఏడేళ్లుగా ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తోంది. రెండు కాళ్లు పనిచేయని ఆమె.. తల్లి సాయంతో ఎమ్మెల్యేలు, అధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతోంది. "ఎప్పటికైనా న్యాయం జరుగుతుందేమో" అనే ఆశతో ప్రతి తలుపు తడుతోంది. కానీ ఇప్పటివరకు ఆమెకు ఎదురైనది మాత్రం నిరాశే.

టెక్నికల్ ఇబ్బందులు ఉన్నాయంటూ అధికారులు చెబుతున్నా.. ఆ కారణాల వెనుక ఒక మనిషి బతుకు ఉందన్న విషయం మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మందులు కొనలేని దుస్థితి.. ఆకలితో గడిచే రోజులు.. ఎవరి మీద ఆధారపడకుండా జీవించాలనే ఆత్మగౌరవం.. ఇవన్నీ ఆమె కన్నీళ్లలో కనిపిస్తున్నాయి.

వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే వద్దకు వెళ్లింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కూడా స్థానిక ఎమ్మెల్యే చుట్టూ తిరుగుతోంది. కానీ సమస్య మాత్రం అలాగే ఉంది.

నాయకులు మారినా.. పాలకులు మారినా.. ఆమె బాధకు ముగింపు కనిపించకపోవడం బాధాకరం.

లక్షల కోట్ల రూపాయల బడ్జెట్‌తో సంక్షేమ పథకాల గురించి గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు.. నెలకు రూ.6 వేల కోసం అర్థిస్తున్న ఓ వికలాంగురాలికి న్యాయం చేయలేకపోవడం పరిపాలనా వైఫల్యం కాదా? టెక్నికల్ సమస్యలు సరిచేయడానికి ఏడేళ్లు పట్టడం వెనుక నిర్లక్ష్యం లేదా?

ఇలాంటి బాధితుల సమస్యలు పరిష్కరించలేని వ్యవస్థ ప్రజలకు ఎలాంటి భరోసా ఇస్తుందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికైనా అధికారులు స్పందించి.. ఆమెకు తక్షణ ఆర్థిక భరోసా కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# భారతీయ భాషా వేసవి శిబిరం విజయవంతం






**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం :** సత్తెనపల్లి పీఎం శ్రీ కేంద్రియ విద్యాలయం సత్తెనపల్లిలోని పి.యం. శ్రీ కేంద్రీయ విద్యాలయంలో మే 13వ తేదీ నుండి 20వ తేదీ వరకు "భారతీయ భాషా వేసవి శిబిరం" బుధవారం విజయవంతంగా ముగిసింది. ఈ ప్రత్యేక శిబిరంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహనను పొందారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్ జగదీష్ కుమార్ గుప్తా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగు ఉపాధ్యాయురాలు యం.మాధవి సాదరంగా స్వాగతం పలికారు. శిబిరం అంతటా విద్యార్థులు అభ్యసనం పట్ల ప్రగాఢమైన ఆసక్తిని, ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ఈ వేసవి శిబిరం పిల్లలకు తెలుగు చదవడం, రాయడం లో విద్యార్థులు మెలకువలను నేర్చుకున్నారు. విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ జానపద సంగీతం, నృత్యం, చిత్రకళ, సాంప్రదాయ ఆహారం, స్థానిక పర్యాటక ప్రదేశాలు మరియు సాంస్కృతిక వారసత్వం గురించి కూడా తెలుసుకున్నారు. శిబిరంలో ప్రతిరోజూ వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు తెలుగు పలకరింపులు, అక్షరాలు, అంకెలు మరియు సాధారణ భాషను నేర్చుకున్నారు. కళ, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, సాంప్రదాయ ఆటలు, కథలు చెప్పడం, సాంస్కృతిక కార్యక్రమాలు, స్థానిక చరిత్ర మరియు భూగోళశాస్త్రం గురించిన ఆసక్తికరమైన విషయాలను పిల్లల అనుభవాన్ని సుసంపన్నం చేశాయి. ఈ శిబిరంలో పాల్గొనడానికి తమ పిల్లలను ప్రోత్సహించి, పాఠశాలకు మద్దతు ఇచ్చిన తల్లిదండ్రులందరికీ పాఠశాల తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ శిబిరం విద్యార్థులకు విజ్ఞానదాయకమైన, సృజనాత్మకమైన మరియు చిరస్మరణీయమైన అనుభవంగా నిలిచింది.

## డీజే అంటే ఉల్లాసం కాదు : ప్రాణాపాయం. డీజే సౌండ్‌తో యువకునికి ప్రాణాపాయం

### – డీజే శబ్దాలపై ప్రభుత్వం కఠిన జీవో తీసుకురావాలంటూ డిమాండ్



**ది 20 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలో డీజే భారీ శబ్దాల కారణంగా ఓ యువకుడు తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాపాయ స్థితికి చేరుకున్న ఘటన కలకలం రేపింది. తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో జరిగిన పెళ్లి వేడుకలో భాగంగా భారీ డీజే సౌండ్ ఏర్పాటు చేశారు. ఊరేగింపులో ఇతర యువకులతో కలిసి డ్యాన్స్ చేస్తున్న సమయంలో, డీజే స్పీకర్ల నుంచి వచ్చిన అధిక డెసిబెల్ శబ్దాలను తట్టుకోలేక యువకుడు ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన యువకుడిని వెంటనే ఆసుపత్రికి తరలించగా, వైద్యులు జుజు+, స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. డీజే శబ్దాల తీవ్ర ఒత్తిడి కారణంగా మెదడులోని రక్తనాళాలు చిట్లి రక్తం గడ్డకట్టినట్లు నిర్ధారించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు.

డీజే శబ్దాలు ప్రాణాంతకమవుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు

– చిన్నపిల్లలు, యువత, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు అధిక శబ్దాల నుంచి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.

– వివాహాలు, ఊరేగింపులు, పండుగల పేరుతో విపరీతమైన శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రత్యేక జీవో తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మోదీ 'మెలోడీ' గిఫ్ట్ ఎఫెక్ట్.. భారీగా పెరిగిన పార్లే ఇండస్ట్రీస్ షేర్లు..

**మే 20 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రస్తుతం ఇటలీ పర్యటనలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ ప్రధాని జార్జియా మెలోనీని కలిశారు. మోదీ, మెలోనీ మంచి స్నేహితులనే సంగతి తెలిసిందే. వీరి స్నేహానికి గుర్తుగా 'మెలోడీ' అనే పదాన్ని వాడుతుంటారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ తాజాగా మెలోనీకి ఒక బహుమతి అందించారు. 'మెలోడీ' పేరుతో ఉన్న చాక్లెట్లను మెలోనీకి మోదీ అందించారుప్రధాని మోదీ, ఇటలీ ప్రధాని మెలోనీకి 'మెలోడీ' చాక్లెట్లు గిఫ్ట్‌గా ఇస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో పార్లే ఇండస్ట్రీస్ సంస్థ షేర్లు ఒక్కసారిగా దూసుకెళ్లాయి. మంగళవారం కంపెనీ షేరు 5% దగ్గర అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. అయితే ఇందులో ట్విస్ట్ ఎంటంటే.. 'మెలోడీ' చాక్లెట్లను తయారు చేసేది పార్లే ఇండస్ట్రీస్ సంస్థ కాదు.. పార్లే ప్రొడక్ట్స్ సంస్థ ముంబై వేదికగా కార్యకలాపాలు సాగిస్తున్న పార్లే ప్రొడక్ట్స్ సంస్థ స్టాక్ మార్కెట్లో లిస్ట్ కాలేదు . పార్లే పేరు ఉండడంతో మదుపర్లు అయోమయానికి గురై పార్లే ఇండస్ట్రీస్ షేర్లపై ఆసక్తి చూపించారు.

# జలధార జలహారతిపై ప్రత్యేక కథనం.

చుండూరు మండలం చిన్నగాదెలవర్రు గ్రామం సామాజిక ఫీడర్ కాల్వ పునర్ధరణ ద్వారా జీవం పోసుకున్న బీడుగా మారిన భూములు

## - ఆయకట్టుకు దిగులేదు
## - సాగునీటి ప్రవాహానికి సిద్ధం
## - వర్షం నీరు భద్రం
## - ఫీడర్ కాల్వలో జలధారలు
## - సాగులోకి బీడు భూములు

**తేది 20 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో రెడ్డి వర ప్రసాద్)** ఆయకట్టు భూములలో ఇకనుంచి సిరులు. పండనున్నాయి. బీడుగా మారిన భూములన్ని జల కళను సంతరించుకోనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలధార జలహారతి కార్యక్రమం రైతులకు కల్పతరువుగా మారనుంది. ఒకప్పుడు ప్రాణాధారమైన ఈ సామాజిక ఫీడర్ కాల్వ ఇప్పుడు నిరుపయోగంగా మారింది. ఒక వైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు నిర్వహణ లేక తన పూర్వ వైభవాన్ని కోల్పోయింది. మట్టి పేరుకుపోయి, తూములు మొరాయించడంతో దిగువ ప్రాంతాలకు సాగునీరు విడుదల కాని పరిస్థితి నెలకుంది. గ్రామ రైతులు స్వయంగా రంగంలోకి దిగి శ్రమదానంతో పూడికతీత పనులకు విఫలయత్నం చేశారు. చుండూరు మండలం చిన్నగాదెలవర్రు గ్రామం సామాజిక ఫీడర్ కాల్వ పునర్ధరణ పనులు చేపట్టారు.




**నిరీక్షణతో..**

చుండూరు మండలం చిన్నగాదెలవర్రు గ్రామంలో సామాజిక ఫీడర్ కాల్వ పునరుద్ధరణ పనులు మొదలయ్యాయి. శ్రమదానంతో పూడికతీత పనులు చేపట్టాలని గ్రామస్తులంతా ఏకమయ్యారు. చెలకపార, గుణపాలు చేతపట్టి గ్రామస్తులంతా కలిసి పనులు చేపట్టారు. ఫీడర్ కాల్వ మరమ్మతు పనుల కొరకు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న రైతుల నిరీక్షణ ఇప్పుడు కార్యరూపం దాల్చనుంది. తాత్కాలిక మరమ్మతులతో ఫైడర్ కాల్వ పనులు చేయకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం సంకల్పించింది. ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించింది. దీంతో మరింతమంది కాల్వ పనులకు ముందుకు వచ్చారు. మట్టిని శాస్త్రీయంగా తొలగించడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని రెట్టింపు చేయబోతున్నారు. దీనివల్ల వర్షాకాలంలో వచ్చే ప్రతి నీటి చుక్కను భద్రపర్చాలని నిర్ణయం తీసుకున్నారు. పనిచేయని పాత తూములను పూర్తిగా తొలగించి, ఆ స్థానంలో ఆధునిక సాంకేతికతతో కూడిన కొత్త తూముల నిర్మాణాన్ని చేపడుతున్నారు.

**ఆయకట్టు తీసి**

ఫీడర్ కాల్వ ఆయకట్టు భూములన్నింటికీ సాగు నీరు అందించాలని కొన్నేళ్లుగా నిరీక్షిస్తున్న రైతుల ఆశలు సఫలీకృతం కానున్నాయి. జలధార జలహారతి కార్యక్రమంతో బీటలు వారిన భూమిలో జల ధారలు ప్రవహించనున్నాయి. ఫీడర్ కాల్వ ఒక కిలోమీటర్ పొడవునా పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు. పూడికతీత పనులు, పైప్ లైన్ లు శుభ్రం చేయడం, వంటి వాటిని వేగంగా చేపడుతున్నారు. దీనివల్ల వర్షాకాలంలో వచ్చే ప్రతి నీటి చుక్కను భద్రపరచుకునే అవకాశం కలుగుతుంది. కాల్వ పునరుద్ధరణ పనులతో రైతుల పాలిట ఒక కల్పవృక్షంగా మారనుంది. 30 మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. 70 ఎకరాల ఆయకట్టు భూములు సాగులోకి రానున్నాయి.

**పంటలు కాపాడుకోవడానికి**

పంటలను కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా రైతులంతా ఏకమై ఫీడర్ కాల్వను సమర్థంగా పునరుద్ధరిస్తున్నారు. పనులు వేగంగా జరుగుతుండగా, రానున్న వర్షాకాలంలో నీటిని నిల్వ చేసేందుకు ఎంతో వెసులుబాటు కలగనుంది. ఫలితంగా నీటి నిల్వ, వినియోగం మెరుగుపడి, సాగు నీటి కొరత తగ్గుతుంది. రైతుల ఇబ్బందులు తొలగనున్నాయి. వ్యవసాయ భూములకు భవిష్యత్తులో నీటి కొరత తీరనుండగా, పంట దిగుబడులు మరింత పెరగనున్నాయి. కాల్వ పునరుద్ధరణ పనులతో అడుగంటిన భూగర్భ జలాలు మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో నాలుగు బోర్ బావులు రీఛార్జ్ కానున్నాయి. వీటిపై ఆధారపడి సాగు చేస్తున్న పంటలన్ని మరింత దిగుబడినిచ్చే అవకాశం ఉందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## 56 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ. 28,55,556/- గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన బాపట్ల ఎమ్మెల్యే

**తేది 20 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో రెడ్డి వర ప్రసాద్)** బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 56 మంది అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన రూ. 28,55,556/- విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. గ్రహీతలు అందచేయబడిన ఆర్థిక సహాయానికి కృతజ్ఞతగా ధన్యవాదాలు తెలిపారు.

## చల్లారెడ్డి పాలెంలో ఘనంగా శ్రీ పోలేరమ్మ తల్లి పొంగళ్ళ కార్యక్రమం



**వేటపాలెం మే 20 (క్రైమ్ కౌంటర్):** చీరాల మండలంలోని చల్లారెడ్డి పాలెం గ్రామంలో మంగళవారం శ్రీ పోలేరమ్మ తల్లి పొంగళ్ళ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు మరియు గ్రామస్తుల ఆహ్వానం మేరకు చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ ప్రభను సందర్శించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు, మహిళలు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామమంతా భక్తి వాతావరణంతో కళకళలాడింది.

# అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పల్నాడు జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంజనా సిన్హా తో కలిసి అమరావతి మండల కేంద్రంలో నియోజకవర్గ రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో, ఆర్డీవో శ్రీరాములు , సిఆర్డిఏ సబ్ కలెక్టర్ సుజాత , ఏడి కీర్తి , జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ఐదుగురు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.సమావేశంలో భూ సమస్యలు,పట్టాదారు పాస్‌బుక్స్,ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి కీలక అంశాలపై ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సేవలను వేగంగా అందించాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను ప్రత్యేక దృష్టితో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సేవలో సమన్వయం, బాధ్యత, వేగం పెరగాలని అధికారులతో చెప్పారు.ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలనే మా లక్ష్యం అని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి రాజీ ఉండదని ఆయన తెలిపారు.

## అక్రమ మట్టి రవాణా లో అప్పికట్లలో కాలువ కట్టలను కూడా వదలటం లేదు

**తేది 20 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో రెడ్డి వర ప్రసాద్)** అప్పికట్లలో కాలువ కట్టలను కూడా వదలటం లేదు. బాపట్ల మండలం అప్పికట్ల గ్రామ పొలాల్లో కాలువ గట్లను కొట్టి అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. ఇక్కడి నుండి పదుల సంఖ్యలో ట్రాక్టర్ ల ద్వారా రెండు ప్రోక్లిన్ లు పెట్టీ త్రవ్వి తరలిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా కాలువ గట్లను కొట్టి మట్టి త్రవ్వుతున్న అక్రమార్కుల భరతం పట్టాల్సిన అవసరం ఉంది. ఇదేమిటని ప్రశ్నిస్తే రాజకీయ నాయకులు అనుమతులు ఇచ్చారు అని బాహాటంగా చెబుతున్నారు. రాజకీయ నాయకులు పేర్లు చెప్పి అధికారులను సైతం బురిడి కొట్టిస్తున్నట్లు తెలిసింది. సహజ వనరులు, కాలువ గట్లు పాడు చేసి ప్రజలకు ద్రోహం చేస్తున్న అక్రమార్కులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నకరికల్లు మండలం జర్నలిస్టుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం:




**క్రైమ్ కౌంటర్ :?నకరికల్లు.(ప్రతినిధి. జి.ఎం.కె. గాంధీ.)** జర్నలిస్టుల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నకరికల్లు ఎంపీడీవో కాశయ్య, ఎస్సై కె. సతీష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.
?ఈ సందర్భంగా ఎంపీడీవో కాశయ్య మాట్లాడుతూ సమాజంలో నిరంతరం వార్తలతో బిజీగా ఉండే జర్నలిస్టులు బాధ్యతగల పౌరులుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ఎంతో సంతోషకరమన్నారు. ముఖ్యంగా ఈ ఎండల్లో బాటసారులకు, ప్రజలకు చల్లని తాగునీరు అందించడం గొప్ప విషయమన్నారు.అదేవిధంగా ఎస్సై కె. సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులకు ప్రజలకు వారిదిగా ఉండే జర్నలిస్టులు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు.ప్రతి ఒక్కరూ ఎండల పట్ల జాగ్రత్తగా ఉండాలని చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని సీనియర్ జర్నలిస్టులు మెట్రో శ్యామ్,సాక్షి సైదా,మాదల నాగూర్, కాకతీయ రిపోర్టర్ సుబ్బయ్య,పల్నాటి సాక్షి రిపోర్టర్ రాము, ఎంపీజే టీవీ న్యూస్ నియాజ్, ప్రజావాణి నాగేశ్వరరావు,ఎంఐ టీవీ రిపోర్టర్ శేఖర్, మరియు అధికార ప్రతినిధులు, నాయకులు,గుమ్మ వీరయ్య,మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ చలివేంద్ర ఏర్పాటుకు వెన్నంటి ఉండి తన వంతు సహకారం అందించిన క్రైమ్ కౌంటర్ నరసరావుపేట నియోజకవర్గ ప్రతినిధి జి.ఎం.కె. గాంధీ కి మెట్లో శ్యామ్ ధన్యవాదములు తెలిపారు.





# వేటపాలెంలో మందుల దుకాణాల సంపూర్ణ బంద్

**వేటపాలెం, మే 20 (క్రైమ్ కౌంటర్):** ఆలిండియా మందుల వర్తక సమాఖ్య మరియు ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు వేటపాలెంలో బుధవారం మందుల దుకాణాలు సంపూర్ణ బంద్ పాటించాయి. అపోలో ఫార్మసీతో పాటు స్థానిక వేటపాలెం కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్‌కు చెందిన అన్ని మెడికల్ షాపులు బంద్‌లో పాల్గొన్నాయి. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్టేషన్ రోడ్డులోని సాయి మెడికల్స్ వద్ద అత్యవసర సేవల కోసం ప్రత్యేక ఎమర్జెన్సీ కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కెమిస్టులు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహిస్తూ ఆన్‌లైన్ మందుల అమ్మకాలను నిషేధించాలని, మత్తుమందుల అక్రమ విక్రయాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో వెసులుబాటుగా తీసుకొచ్చిన జి.ఓ. 220ను కొందరు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తూ, ఆ జి.ఓను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ర్యాలీ అనంతరం బంద్‌కు సహకరించిన అధికార యంత్రాంగానికి, ప్రజలకు, మీడియా ప్రతినిధులకు వేటపాలెం కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కంకిపాటి ప్రభాకరరావు, కార్యదర్శి యెనిశెట్టి దివాకర్, ఖజాంచి గొల్లపూడి వినోద్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# చుండూరి వాసు తల్లి మృతికి నివాళులు



**చీరాల, మే 20 (క్రైమ్ కౌంటర్):** చుండూరి వాసు తల్లి మృతి చెందగా, వారి పార్థివ దేహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిడ్ క్యాప్ ఛైర్మన్‌గా కొనసాగుతున్న పిల్లి మాణిక్యరావు కూడా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. స్థానికులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై మృతురాలికి ఘన నివాళులు అర్పించారు.

# ఉన్న ఇల్లు కాలి బూడిదయ్యింది

## అధికారులు మరియు దాతలు సహాయం చేయమని మనవి

**ది 20 మే 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్)** బాపట్ల జిల్లా, నగరం మండలం, పెద్దవరం గ్రామంలో వసిమాళ్ళ నాగమల్లేశ్వరరావు కుమారి లకు చెందిన ఉన్న ఒక్క పూరిల్లు ప్రమాదావశాత్తు అగ్నిప్రమాదంలో కాలి బూడిదైపోయింది. ఆ ఇంటిలోనున్న వంటపాత్రలు, బియ్యం, బట్టలు మొత్తం కాలిపోయాయి. ఇల్లు కోల్పోయి, ఆస్తి నష్టంతో, తింటానికి పూట అన్నం దొరకక రెక్కాడితే డొక్కాడని బ్రతుకులతో కుటుంబం చాలా ఇబ్బంది పడుతుంది. కట్టుకుంటానికి బట్టలు లేక గూడు సహితం కోల్పోయి నానా ఇబ్బందులు పడుతున్న ఈ కుటుంబాన్ని ఆదుకోవటానికి ప్రభుత్వ అధికారులు మరియు దాతలు ముందుకురావాలని ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటే ఆ దేవునికి కానుక వేసినట్లే కదా... అని ఆవేదనతో బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో చీఫ్ రెడ్డి వర ప్రసాద్ విన్నవించుకుంటున్నారు







# పేస్ యాప్ ఫోటోల పద్ధతి ద్వారా ఫోటోలు అప్లోడ్ కాక కూలీలు ఇబ్బందులు కు గురవుతున్నారు కావున తక్షణం రెండు పూట్ల ఫోటో పద్ధతిని రద్దుచేయాలి

**తేది 20 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో రెడ్డి వర ప్రసాద్)** ఉపాధి హామీ పథకం కూలీల ఫేస్ యాప్ రద్దుచేయాలి. రెండుపూటల పనిపద్ధతి నిలిపివేయాలి. బాపట్ల పట్టణ సిఐటియు నాయకులు కె. శరత్ గ్రామీణ ఉపాధి పథకం కూలీల సమస్యలపై మూలపాలెం గ్రామంలో సచివాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వేసవికాలం పనులులేక కుటుంబాలు గడవక వ్యవసాయకూలీలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు, కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి పథకాన్ని పేరు మార్చి 125 రోజులు పని కల్పిస్తామని అనేక ప్రకటనలు ఇచ్చి గతంలో ఉన్న అనేక నిబంధనలో మార్పులు చేసి రెండు పూట్లా పేస్ యాప్ ఫోటోల పద్ధతి తీసుకురావడం ద్వారా అనేక చోట్ల పనిచేసినప్పటికీ సరైన సమయంలో ఫోటోలు అప్లోడ్ కాక వ్యవసాయ కూలీలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు,తక్షణం రెండు పూట్ల ఫోటో పద్ధతిని రద్దుచేయాలి అని డిమాండ్ చేశారు,ఉపాధిహామీకి మన రాష్ట్రానికి 10వేల కోట్లు కేంద్రం నిధులు కేటాయించాలి,సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలి,మంచినీళ్ళు, మజ్జిగ సౌకర్యం కల్పించాలి,30 రోజులుపని చేసిన ప్రతి కుటుంబానికి పనిముట్లు, ప్రతిగ్రూప్ కి టెంట్, మెడికల్ కిట్ ఇవ్వాలి,ఉపాధి వేతనదారులు ప్రమాదంలో మరణిస్తే 10లక్షలు ఎక్స్రేసియా ఇవ్వాలి,కుటుంబానికి 200 రోజులు పని,రోజుకి రూ700/-లు వేతనం ఇవ్వాలి.అవినీతిని అరికట్టాలి, పని ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నవారికి పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలి,పాత బకాయిలు,పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.









# పెద్దవడుగూరు పరిధిలో ఇసుక మాఫియాపై నిఘా: నాలుగు ట్రాక్టర్ల సీజ్!




**పెద్దవడుగూరు, మే 21:క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండల పరిధిలోని చిట్టూరు గ్రామం వద్ద పెన్నా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పెద్దవడుగూరు పోలీసులు బుధవారం రాత్రి రౌండ్ అప్ చేసి సీజ్ చేశారు. ఈ దాడికి సంబంధించిన వివరాలను పెద్దవడుగూరు సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) ఆంజనేయులు మీడియాకు వెల్లడించారు.ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం... చిట్టూరు గ్రామం సమీపంలోని పెన్నా నది పాయల నుండి కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా అర్ధరాత్రి వేళల్లో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. ఈ మేరకు నిన్న రాత్రి ఎస్సై ఆంజనేయులు తన సిబ్బందితో కలిసి చిట్టూరు గ్రామ పరిసరాల్లో నిఘా పెట్టారు.నది నుండి ఇసుకను లోడ్ చేసుకుని వస్తున్న నాలుగు ట్రాక్టర్లను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అధికారులను చూసి ఇసుక అక్రమ రవాణాదారులు పారిపోయే ప్రయత్నం చేసినప్పటికీ, సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

"ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి, సహజ వనరులను అక్రమంగా తరలిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఇసుక దొంగతనాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం." ఆంజనేయులు, ఎస్సై, పెద్దవడుగూరు

# బాపట్లలో భయంకర రోడ్డు ప్రమాదం : ప్రాణం బలిదానం

# శిరో రక్ష అంటే అంత నిర్లక్ష్యమా : హెచ్చరికలు మీ కోసం కాదా

**హెల్మెట్ ఉంటే తలకు గాయాల ప్రమాదం తగ్గుతుంది**

**ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడే అవకాశాలు పెరుగుతాయి**

**ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత**

**"హెల్మెట్ పెట్టుకోండి : మీ ప్రాణాలను కాపాడుకోండి. మీరు ప్రాణాలతో తిరిగి వస్తారని మీ కోసం ఇంటివద్ద ఎదురుచూస్తున్నారు"**

**– ప్రజలను ప్రశ్నిస్తున్న : కలెక్టర్ మరియు సూపెరింటిండెంట్ అఫ్ పోలీస్**



**తేది 20 మే 2026 . (బాపట్ల క్రైమ్ కౌంటర్ బ్యూరో రెడ్డి వర ప్రసాద్)** బాపట్ల హైదరపేట సమీపంలో రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్న ఘటన తీవ్ర కలకలం రేపింది. ప్రమాదం ధాటికి ఇద్దరు యువకులు రోడ్డుపై పడిపోగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఘటనాస్థలిలో రక్తపు మడుగులు కనిపించడంతో అక్కడి వాతావరణం ఉద్రిక్తంగా మారింది.

ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అతి వేగం ప్రాణాలు తీస్తోంది... యువత జాగ్రత్తగా వాహనాలు నడపాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

శిరో రక్ష అంటే ప్రాణ రక్ష – హెల్మెట్ ఎక్కడ?

బాపట్ల హైదరపేట వద్ద జరిగిన బైక్ ప్రమాదం మరోసారి హెల్మెట్ ప్రాముఖ్యతను గుర్తు చేసింది. రెండు బైక్‌లు ఢీకొన్న ఈ ఘటనలో ఒకరి పరిస్థితి విషమంగా మారింది.

వేగం కంటే ప్రాణం ముఖ్యం...

బైక్‌పై బయటకు వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీసులు సూచిస్తున్నారు.

# చీరాలలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను కలిసిన జనసేన నాయకులు



**చీరాల, మే 20 (క్రైమ్ కౌంటర్):** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చీరాలకు వచ్చిన సందర్భంగా చీరాల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య నియోజకవర్గ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా చీరాల నియోజకవర్గంలో వైద్య ఆరోగ్య శాఖకు అవసరమైన నిధులు మంజూరు చేయడం, చీరాలలో క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటు కోసం నిధులు విడుదల చేయడంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ కీలక పాత్ర పోషించినందుకు జనసేన పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చీరాల నియోజకవర్గ దశదిశ మార్చే అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే మాలకొండయ్యకు ప్రభుత్వం నుంచి మరింత సహకారం అందించాలని వారు మంత్రి ని కోరారు.

మంత్రి ని కలిసిన వారిలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, వేటపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఉగ్గిరాల మార్కండేయులు, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు మామిడాల శ్రీనివాసరావు, లక్కాకుల నాగేశ్వరరావు, పాపిశెట్టి అంజిబాబు, లాయర్ కనపర్తి రామారావు తదితరులు పాల్గొన్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jaganannа colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

ప్రకాశం



APTEL/25/A2843

# క్రైం కౌంటర్


webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 170 గురువారం 21- 05 - 2026 పేజీలు : 4 వెల. 2










ఈ నెల 23 వ తేదీన అనగా శనివారం రోజున పల్నాడు జిల్లా క్రోసూరు మండలం లో క్రైమ్ కౌంటర్ దిన పత్రిక ఎడిటర్ మరియు CEO గారైన గౌరవ కటికల వర ప్రసాద్ గారి గృహం నందు జరుగనున్న వారి ప్రియతమ తండ్రి కీ. శే. కటికల నాగయ్య గారి పెద్ద ఖర్మ కార్యక్రమం జరుగును కావున పాత్రికేయులు అందరం ఈ కార్యక్రమానికి వచ్చి వారి కుటుంబాన్ని దర్శించి మీ వెనుక మేమున్నాము అని ధైర్యం చెప్పి వారికి వారి కుటుంబానికి ఓదార్పు అందిద్దాం మరియు కీ. శే. కటికల నాగయ్య గారి పవిత్ర ఆత్మకు నివాళులర్పిద్దాం.

## కష్ట కాలం లో వెంట వచ్చి నిలబడేవాడే నిజమైన స్నేహితుడు....



# సరదాగా తాటి ముంజలు తిన్న సీఎం చంద్రబాబు

### సీఎం చంద్రబాబుతో కలిసి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** కుప్పంలో ఎంతో వైభవంగా జరుగుతున్న గంగమ్మ జాతర లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ సతీమణి నారా భువనేశ్వరి తో కలిసి గంగమ్మ తల్లికు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం కుప్పం నుంచి బెంగళూరుకి తిరుగు ప్రయాణంలో రోడ్డు పక్కన ఉన్న కల్లుగీత కార్మికుడు వద్ద తన కాన్వాయ్ ని ఆపి, ఒక సీఎం అయినప్పటికీ ఒక సామాన్యుని వలె సరదాగా తాటి ముంజలు తిన్నారు. అనంతరం కల్లుగీత కార్మికుల యొక్క బాగోగులను తెలుసుకున్నారు. సీఎంతో పాటు ప్రభుత్వ విప్, కుప్పం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సరదాగా తాటి ముంజలు తిన్నారు. ఒక సీఎం తన దగ్గరికి వచ్చి తాటి ముంజలు తినడంతో ఆ గీత కార్మికుని ఆనందానికి అవధులు లేవు.

# సి సి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన! ఎంఎల్ ఏ ఇంటూరి

**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,**మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. 1.9 కోట్ల రూపాయల నెల్లూరు రూరల్ డెవలప్మెంట్ అథారిటీ (నుడా) నిధులతో, పట్టణంలోని పలు వార్డులలో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి పోతురాజుమిట్ట వద్ద బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, అన్న క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, క్లస్టర్ ఇంచార్జి వడ్డెళ్ళ రవిచంద్ర, చల్లా నాగేశ్వరరావు, కాంట్రాక్టర్ చల్లా మనోజ్, మంగపాటి శ్రీనివాసరావు, కోటపూరి శ్రీనివాసులు, మోసంగి



ప్రసాద్, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, మురారిశెట్టి వెంకట సుధీర్, మురారిశెట్టి శ్రీకాంత్, గడ్డం మాలకొండయ్య, జక్కుల శ్రావణ్, గొంది నరసింహారావు, వార్డు అధ్యక్షులు అనుబంధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# పత్తిపై దిగుమతి సుంకాన్ని ఉపసంహరించండి



**క్రైం కౌంటర్ న్యూస్,మే 20:**దేశీయ అవసరాలకు కొరత లేకుండా చూడటంతో పాటు ధరల స్థిరత్వం కోసం పత్తిపై ఉన్న 11 శాతం దిగుమతి సుంకాన్ని తాత్కాలికంగా ఉపసంహరించుకోవాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు పౌర విమానయాన మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు, టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు విజ్ఞప్తి చేశారు. పత్తి ఎగుమతులపై అక్టోబరు 31 వరకు తాత్కాలిక నియంత్రణలు విధించాలని, సీసీఐ నిల్వలను మధ్యవర్తులకు కాకుండా నేరుగా ఉత్పత్తిదారులకే సరఫరా అయ్యేలా చూడాలని కోరారు. రాష్ట్ర వ్యవసాయ, ఎగుమతి, పారిశ్రామిక రంగాలకు సంబంధించిన పలు కీలక సమస్యలపై మంగళవారం వారు కేంద్ర మంత్రితో చర్చించారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....** మార్కాపురం =బత్తుశ్రీ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివరాంపురం గ్రామంలో జరిగిన గొలుసు లాకింగ్ ఘటనపై మార్కాపురం పట్టణ సీఐ శ్రీ ఎం.డి. అల్తాఫ్ హుస్సేన్ , మరియు పట్టణ ఎస్ఐ శ్రీ విశ్వనాథరెడ్డి గ్రామానికి వెళ్లి బాధితులను పరామర్శించి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

వచ్చిన సమాచారం మేరకు, గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు రాత్రి సమయంలో గ్రామంలో సంచరిస్తూ బాధితుల మెడలో ఉన్న లాక్కెళ్లినట్లు ప్రాథమికంగా తెలిసింది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది.

ముద్దాయుల పట్టివేత కోసం ప్రత్యేక బృందాలతో ముమ్మర గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు......

# అల్లా కరుణతో ఉన్నత స్థానానికి ఎదగాలి

## అంజాద్ భాషకు హజ్ యాత్ర శుభాకాంక్షలు, వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్,

**క్రైమ్ కౌంటర్ న్యూస్.....మనకప్పుడు జిల్లా......**హజ్ యాత్రకు వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ వైసీపీ మాజీ మైనార్టీ మినిస్టర్ ఁ మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష అల్లా యొక్క కరుణతో రాజకీయంగా మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఆకాంక్షించారు. హజ్ యాత్రకు వెళుతున్న అంజాద్ భాషకు ఆయన ఈ సందర్భంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం గా రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలకు అంజాద్ భాష ఎన్నో సేవలు అందించారని, వాటిని నేటికీ ముస్లిం సమాజం స్మరించుకుంటూ ఉందని తెలిపారు. హజ్ యాత్ర చేస్తున్న అంజద్ భాషా కు వారి కుటుంబ సభ్యులకు అల్లా యొక్క ఆశీస్సులు దక్కి రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ఆయన ఆకాంక్షించారు. ఈసారి డిప్యూటీ సీఎం తో పాటు ఉన్నతమైన స్టయి పోలియో క్యాబినెట్ పదవి సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజా సేవలో ఉండే నాయకుడు అంజద్ భాష అని ఆయన మరోసారి ఘనవిజయం సాధించి ముస్లిం మైనార్టీ వర్గాలతో పాటు ఇతర వెనుకబడి ఉన్న వర్గాలకు అమూల్యమైన సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని హజ్ యాత్రలో అంజాద్ భాష ప్రార్థన చేస్తారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆయన



ఆకాంక్షించారు.రానున్న 2029 ఎన్నకల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రభాంజనం సృష్టించి భారీ విజయం సాధించి జననేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి మరల ముఖ్యంమంత్రిగా చూడబోతున్నామని అయన తెలిపారు.

# లబ్ధిదారులకు పట్టాలు అందజేత ఇంటూరి, సబ్ కలెక్టర్ హిమవంశీ



**గుడ్లూరు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** మండలంలోని సాలిపేట పంచాయతీలోని కర్లపాలెం ఎస్టి. కాలనీ వాసులకు 80 మందికి ప్లాట్లను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ హిమ వంశీ బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోరామాయపట్నం పోర్టు ఈఈ శివరాం, డిఈ మస్తాన్ రావు, ఏఈ గోపికృష్ణ, ఎలక్ట్రికల్ ఏడిఈ విజయ్ బాబు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసిల్దార్ బాలకిషోర్, మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు సోములు, పార్టీ నాయకులు చాపల రమణయ్య, అట్లా కోటయ్య, ఆవుల శ్రీను, కొక్కిలిగడ్డ సుబ్రహ్మణ్యం, పొట్టేళ్ల మురళి, పోలుగంగు కృష్ణ, గొల్లపోతు హరిప్రసాద్, అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో ఎనర్జీ ఆడిట్..

## పగలు వెలిగే వీధి దీపాలకు చెక్.. రూఫ్ టాప్ సోలార్‌కు ప్రాధాన్యం



**క్రైం కౌంటర్ న్యూస్,మే 20:**రాష్ట్రంలోని పట్టణాలను పరిశుభ్రంగా, స్మార్ట్‌గా, ఇంధన పొదుపు పరంగా సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ పొదుపు, ఈవీ చార్జింగ్ మౌలిక వసతులు, ఈ–బైక్స్, ఈ–స్కూటర్ల వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా భారీ కార్యాచరణ చేపట్టారు. ముఖ్యంగా అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో విద్యుత్ పొదుపు చర్యలు తీసుకోనున్నారు. రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు, విద్యుత్ వాహనాల ప్రోత్సాహం, షేర్డ్ మైక్రో మొబిలిటి వ్యవస్థల అమలుపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈనెల 14న మంత్రివర్గం ఆమోదించిన 'రీసోర్స్ కన్జర్వేషన్ అండ్ సెల్ఫ్ రిలయెన్స్' కార్యాచరణ ప్రణాళిక భాగంలో ఈ ఇంధన పొదుపు చర్యలు చేపడుతున్నారు.

### సమగ్రంగా ఎనర్జీ ఆడిట్

రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఎనర్జీ ఆడిట్ నిర్వహించాలని మున్సిపల్ శాఖ ఆదేశించింది. ఇందులో భాగంగా వీధి దీపాలు, మున్సిపల్ భవనాలు, నీటి సరఫరా పంపింగ్ స్టేషన్లు, మురుగు నీటి శుద్ధికేంద్రాల వద్ద విద్యుత్తు వినియోగం, వాహనాల వినియోగంపై సమగ్ర అధ్యయనం చేపట్టనున్నారు. మొదట మున్సిపల్ కార్పొరేషన్లు, సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీల్లో ఈ ఆడిట్ ప్రారంభించి, తర్వాత మిగిలిన పట్టణ స్థానిక సంస్థలకు విస్తరించనున్నారు. ఏపీయూఐఏఎంఎల్, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ, ఈఈఎ?సఎల్, విజయవాడ ఎస్పీఏ సహకారంతో ఈ ప్రక్రియ కొనసాగనుంది.పగటి పూట వీధి దీపాలు వెలగడాన్ని పూర్తిగా నివారించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. సాధారణ లైట్ల స్థానంలో ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేయడం, రాత్రి తక్కువ ట్రాఫిక్ సమయంలో లైట్ల ప్రకాశాన్ని తగ్గించడం, అవసరం లేని అలంకార లైటింగ్‌ను నియంత్రించడం వంటి చర్యలు తీసుకోనున్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయాల్లో అవసరం లేని విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం, ఏసీలను కనీసం 24 డిగ్రీల వద్ద నిర్వహించడం, పార్కుల్లో అలంకార లైటింగ్‌ను పరిమితం చేయాలని ఆదేశించారు. అన్ని రకాల ప్రభుత్వ భవనాలపై రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటుకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ)కు సూచించారు. డిస్కమ్‌ల నెట్ మీటరింగ్, ఆర్థిక నమూనాలు, ప్రభుత్వ పథకాల అనుసంధానం వంటి అంశాలను పరిశీలించనున్నారు.

### విద్యుత్ బిల్లుల తగ్గింపుపై దృష్టి

నీటి సరఫరా, మురుగునీటి పంపింగ్ స్టేషన్లలో విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. ఆఫ్–పీక్ అవర్స్‌లో పంపింగ్, పాత మోటార్ల పరీక్షలు, ఓవర్ ఫ్లో నియంత్రణ, అధిక విద్యుత్ బిల్లులు వచ్చే స్టేషన్లలో సామర్థ్య పెంపు చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ వాహనాల ఇంధన వినియోగంపై కూడా కఠిన పర్యవేక్షణ చేయనున్నారు. డీజిల్ వాహనాల స్థానంలో దశల వారీగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టే ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.

### ఐదు నగరాల్లో ఈవీ చార్జింగ్ స్టేషన్లు

విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, నెల్లూరు, తిరుపతిని మోడల్ ఈ–మొబిలిటీ నగరాలుగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి నగరానికి రూ.50 కోట్ల కార్పస్ నిధులతో ప్రతి మూడు కిలోమీటర్ల పరిధిలో ఒక ఈవీ చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకుంది. పార్కింగ్ స్థలాలు, బస్‌బేలు, మార్కెట్ యార్డులు, మున్సిపల్ భవనాల్లో పీపీపీ విధానంలో చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రైవేట్ భాగస్వాములు చార్జింగ్ పరికరాలు, నిర్వహణ బాధ్యతలు చేపట్టనుండగా.. పట్టణ స్థానిక సంస్థలు స్థలం, అనుమతులు, విద్యుత్ కనెక్షన్ వంటి సౌకర్యాలు కల్పించనున్నాయి. యాప్ ఆధారిత ఈ–స్కూటర్, ఈ–బైక్ సేవలను ప్రభుత్వం ప్రోత్సహించనుంది. అంతర్జాతీయ సంస్థల నమూనాలను అధ్యయనం చేసి, ఆంధ్రప్రదేశ్ కు అనుకూలమైన విధానాన్ని రూపొందించాలని సీడీఎంఏకు ఆదేశాలిచ్చారు. డాకింగ్ జోన్లు, పార్కింగ్ నియంత్రణ, జియో ఫెన్సింగ్, వేగ పరిమితులు, హెల్మెట్ భద్రత, బీమా, రియల్‌టైం డేటా షేరింగ్ వంటి నిబంధనలు అమలు చేయనున్నారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, ఐటీ కారిడార్లు, విద్యాసంస్థలు, పర్యాటక ప్రాంతాల్లో ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు.

# ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి వర్ధంతి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్,**ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి వర్ధంతి సందర్భంగా కోవూరు రోడ్డులోని ప్రకాశం పంతులు కాంస్య విగ్రహం వద్ద ఆంధ్ర కేసరి సేవా సమితి సభ్యులు ఆంధ్ర కేసరి అభిమానులు బుధవారం ఘనంగా నివాళులను అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి సేవా సమితి అధ్యక్షులు మంచిరాజు మురళి జనరల్ సెక్రెటరీ ఇప్పగుంట సుబ్రహ్మణ్యం బ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ రావులకొల్లు వెంకటేశ్వర్లు భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఘట్టమనేని హరిబాబు, ప్రధాన కార్యదర్శి గాంధీ, నారాయ నం రాధాకృష్ణమాచార్యులు, కాకర్ల రాజగోపాల్ , గణపతిరాజు శేషగిరిరావు, చలంచర్ల సుబ్బారావు, పెట్లూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధుల నివాసాలు అమరావతిలో సిద్ధం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 20:** రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలు ఒక్కొక్కటిగా నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి వస్తున్నాయి. కిందటేడాది సీఆర్డీఏ భవనం అందుబాటులోకి రాగా ఇప్పుడు ప్రజా ప్రతినిధుల క్వార్టర్స్ అందుబాటులోకి వస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన 23 నెలల్లోనే రికార్డు వేగంతో వీటిని పూర్తి చేసి అన్ని హంగులతో ఈ అపార్ట్‌మెంట్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. మరో వారం పది రోజుల్లో వీటిని జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్(జీఏడీ)కి అప్పగించనున్నారు.

### పునర్నిర్మాణ పనులు ప్రారంభమైన తరువాతే

2024లో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే వీటి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు స్వయంగా భవనాలను పరిశీలించి తొమ్మిది నెలల్లో వాటిని పూర్తి చేసి తమకు అప్పగించాలని కోరారు. అయితే ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యే వరకూ వీటి పనులు అంతగా సాగలేదు. నిజానికి 2019 నాటికే ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు సంబంధించిన ఆరు అపార్ట్‌మెంట్లు 85 శాతం పనులు పూర్తి చేసుకున్నాయి. అయితే అత్యంత కీలకమైన ఇంటీరియర్, గార్డెనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనులు కొంత మేర పెండింగులో ఉన్నాయి. వీటితోపాటు సీవరేజ్ ట్యాంకు నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. వీటన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు.ఎమ్మెల్సీ క్వార్టర్స్‌కు సంబంధించిన ఆరు అపార్ట్‌మెంట్ల నిర్మాణం 2019 నాటికి సివిల్ వర్కులను కూడా పూర్తి చేసుకోలేదు. మొండి గోడలతో ఉన్న వీటిని కూటమి ప్రభుత్వం వచ్చాక 23 నెలల్లో దాదాపుగా పూర్తి చేశారు. బయట రంగులు వేసే పనులు జరుగుతున్నాయి. స్విమ్మింగ్ పూల్, క్లబ్ హౌస్, వైద్య సదుపాయాలతోపాటు, ఆరోగ్య, వ్యాయామ కేంద్రం వంటి అత్యాధునిక సదుపాయాలు ఎన్నో సిద్ధం చేశారు.

సీడ్ యాక్సిస్ రోడ్డుకు పక్కనే... ప్రజా ప్రతినిధుల కోసం నిర్మించిన ఈ భవనాలు సీడ్ యాక్సిస్ రోడ్డును అనుకుని ఉంటాయి. మొత్తం నాలుగు వరుసల్లో 12 అపార్టుమెంట్లను నిర్మించారు. ప్రతి అపార్ట్‌మెంటులో ఫ్లోరుకు 2 ఫ్లాట్లు ఉంటాయి. ఒక్కో ఫ్లాట్ 3,500 చ.అడుగుల విస్తీర్ణం ఉంటుంది. ఒక్కో అపార్ట్‌మెంట్‌లో 24 ఫ్లాట్ల చొప్పున మొత్తం 288 మంది ప్రజా ప్రతినిధులకు సరిపోతాయి. ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీలో 175 మంది, శాసన మండలిలో 60 మంది ప్రజా ప్రతినిధులు... కలిపి మొత్తం 235 మంది ఉన్నారు. ప్రతి ఫ్లాటులో మూడు బెడ్రూములు, ఆఫీస్ రూము, విజిటర్స్ లాంజ్, కిచెన్, ఓపెన్ హాలు ఉన్నాయి. ఈ భవనాలన్నింటినీ షీర్ వాల్ టెక్నాలజీతో నిర్మించారు. వీటిని గ్రీన్ ఎనర్జీ బిల్డింగులుగా మార్చేందుకు భవనాలపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తున్నారు.

## హుడా చైర్మన్ షేక్ రియాజ్ భాషను కలిసిన డాక్టర్ సయ్యద్ అసిఫ్ వుద్దీన్



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, ఒంగోలు నియోజవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి, హుడా చైర్మన్ షేక్ రియాజ్ భాషను బుధవారం డాక్టర్ సయ్యద్ అసిఫ్ వుద్దీన్ కలిశారు. సశీత పేటలోని హుడా కార్యాలయంలో మర్యాదగాపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఇరువురు కొన్ని విషయాలను గురించి చర్చించికున్నారు.

## తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు..

క్రైం కౌంటర్ న్యూస్,మే 20: పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహించడంలో భాగంగా పలు సంస్థల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఆమోదం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 98 టన్నుల (టీపీడీ) సామర్థ్యం కల ఏడు కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వీటితోపాటు సుమారు 6,700 మెగావాట్ల సామర్థ్యం కల మూడు సోలార్ ప్రాజెక్టులకు, తిరుపతిలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుకు ఆమోదం లభించింది. బయోగ్యాస్ ప్లాంట్లను 24 నెలల్లో పూర్తి చేయాలని నిర్దేశించారు. ప్రభుత్వం అనుమతి తెలిపిన ప్రాజెక్టులు ఇవీ

విజయనగరం జిల్లా వంగర మండలం తలగం గ్రామంలో అమృతశ్రీ బయో సీఎన్జీ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ 12 టీపీడీ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం లభించింది.

ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా ఉదయగిరి మండలం సున్నంవారిచింతల గ్రామంలో శ్రీ బాలాజీ బయో ఎనర్జీస్ అండ్ ఆర్గానిక్స్ ప్రైవేటు లిమిటెడ్ 12 టీపీడీ సామర్థ్యంతో ఏర్పాటు చేసే ప్లాంటుకు ఆమోదం తెలిపారు.

తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో విభా బయోఫ్యూయల్స్ ప్రైవేటు లిమిటెడ్ 15 టీపీడీ సామర్థ్యంతో ఏర్పాటు చేయనున్న ప్లాంట్కు గ్రీన్ సిగ్నల్ లభించింది.

ఎన్టీఆర్ జిల్లా జీ కొండూరు మండలంలో ఐఓసీ జీపీఎస్ రెన్యువబుల్స్ ప్రైవేటు లిమిటెడ్ 15 టీపీడీ సామర్థ్యంతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేస్తుంది.

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం మేనకూరు గ్రామంలో ఎనర్జియా బయోఫ్యూయల్స్ ఎల్ఎల్పీ సంస్థ 12 టీపీడీ కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది.

ఏలూరు జిల్లా దెందులూరు మండలం ముప్పవరం గ్రామంలో 20 టీపీడీ కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం లభించగా దీన్ని హెచ్పీసీఎల్ రెన్యువబుల్ అండ్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థ ఏర్పాటు చేస్తోంది.పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం విప్పర్లలో 12 టీపీడీ కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి డెల్టా బయోగ్యాస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థకు అనుమతి దక్కింది.

అనంతపురం జిల్లా డీహీరేహాల్ మండలంలోని కడలూరు, హులికల్ గ్రామాల్లో 140.80 మెగావాట్ల సామర్థ్యం కల సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్ థర్టీన్ ప్రైవేట్ లిమిటెడ్కు ఆమోదం తెలిపారు.

శ్రీసత్యసాయి జిల్లా అమడగూరు మండలంలో 6,600 మెగావాట్ల సామర్థ్యం కల సోలార్ పవర్ ప్రాజెక్టు, దానితోపాటు 29వేల మెగావాట్ల సామర్థ్యం కల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజి సిస్టమ్ ప్రాజెక్టును రెండుదశల్లో ఏర్పాటు చేస్తారు.

క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్ త్రీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నంద్యాల జిల్లా అవుకు మండలం సింగనపల్లిలో 35 మెగావాట్ల సామర్థ్యం కల సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.

తిరుపతి జిల్లాలో యమన్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 89 కిలో టన్స్ పర్ యానమ్(కేటీపీఏ) సామర్థ్యం కల గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టు 0.5 మిలియన్ మెట్రిక్ టన్స్ పర్ యానమ్ (ఎంఎంటీపీఏ) గ్రీన్ అమ్మోనియాను ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రాజెక్టును 36 నెలల్లో పూర్తి చేయాల్సి ఉంది.

వైఎస్సార్ కడప జిల్లాలో అదానీ హైడ్రో ఎనర్జీ ఎలవెన్ లిమిటెడ్ 2,250 మెగావాట్ సామర్థ్యంతో గండికోట-2 పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టులు అన్నింటికీ ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ -2024 ప్రకారం ప్రోత్సాహకాలు అందజేస్తారు.





## కుందురు చంద్రశేఖర్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా

క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా.... తర్లుపాడు మండలం తుమ్మలచెరువు గ్రామ పంచాయతీకి చెందిన కుందురు చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల కాలంలో మరణించగా ఈరోజు దశదినకర్మ కార్యక్రమం కాగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు , మరియు తదితరులు పాల్గొన్నారు...



క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....గిద్దలూరు మండలం దిగమెట్ట అటవీ ప్రాంతంలో అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న కారు...
నలుగురికి గాయాలు 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు పూర్తి వివరాలు పోలీస్ విచారణలో తెలియాల్సి ఉంది..

## కంభంలో భారీ ర్యాలీ నిర్వహించిన మెడికల్ స్టోర్స్ నిర్వాహకులు.






క్రైమ్ కౌంటర్ న్యూస్..... మార్కాపురం జిల్లా... ఈరోజు బుధవారం దేశవ్యాప్తంగా ఇండియన్ మెడికల్ అండ్ డ్రగ్గిస్ట్ డీలర్ అసోసియేషన్ పిలుపు మేరకు ఈరోజు కంభం సబ్ డివిజన్లోని మెడికల్ స్టోర్స్ నిర్వాహకులు స్వచ్ఛందంగా ఈరోజు మెడికల్ స్టోర్స్ బంద్ చేసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రియా కార్డు ప్రదర్శిస్తూ ఆన్లైన్ అమ్మకాలు వెంటనే నిషేధించాలని, నకిలీ మందుల కంపెనీల తయారీని నిషేధించాలని, కార్పొరేట్ సంస్థల అడ్డగోలు డిస్కౌంట్లను నియంత్రించాలని, నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న జీవోలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. అనంతరం భారీ మానవహారం నిర్వహించారు.భారీ ర్యాలీతో చౌక్ సెంటర్ నుండి బస్ స్టాండ్ మీదుగా మండల తహాశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కిరణ్ కు డిమాండ్లతో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖాదీజ మండలాల మెడికల్ స్టోర్స్ నిర్వాహకులు పాల్గొన్నారు.....

## మార్కాపురం జిల్లా అభివృద్ధి కార్యాచరణపై ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష..... సమావేశం.



క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా...ఈ సమావేశంలో ,గౌరవ ఒంగోలు ఎం.పి శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి , గౌరవ కనిగిరి శాసనసభ్యులు మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి , గౌరవ మార్కాపురం శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణ రెడ్డి , మరియు ఎర్రగొండపాలెం టిడిపి పార్టీ ఇంచార్జ్ శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు, పాల్గొన్నారు.అలాగే మార్కాపురం జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ సునీత, ఐఏఎస్ , జాయింట్ కలెక్టర్ శ్రీ పి. శ్రీనివాస్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో నూతన మార్కాపురం జిల్లా అభివృద్ధి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ విస్తరణ, ప్రజలకు మెరుగైన సేవల అందజేత, ప్రభుత్వ కార్యక్రమాల అమలు మరియు అధికారుల పనితీరుపై సమగ్రంగా చర్చించి సమీక్ష నిర్వహించారు.....





క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....పొదిలి శ్రీ సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శివార్జున్ కుమారుడు చిరంజీవి సుశేన్ రామ్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన దృశ్యాలు

## మార్కాపురం పట్టణంలో.బీఎస్ఎన్ఎల్ పెన్షనర్ల డీఏ నిలుపుదలపై బీఎస్ఎన్ఎల్ కార్యాలయ ప్రధాన గేటు వద్ద నిరసన కార్యక్రమం




క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా...మార్కాపురం పట్టణంలో.బీఎస్ఎన్ఎల్ పెన్షనర్ల డీఏ నిలుపుదలపై బీఎస్ఎన్ఎల్ కార్యాలయ ప్రధాన గేటు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఎస్.ఏ. సలీం (బీఎస్ మార్కాపురం, ఓఎస్ ఆఫ్ ఏఐబీఎస్ఎన్ఎల్పిడబ్ల్యూఏ ఏపీ) మాట్లాడుతూ, డీపీఈ విడుదల చేసిన డీఏ ఉత్తర్వుల్లోని 5వ పేరాను వెంటనే తొలగించాలని, 2026 జనవరి నుంచి నిలిపివేసిన డీఏను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఎం. కృష్ణారావు, పి. శంకరరావు, డి. మంగయ్య, పి. వెంకటేశ్వర్లు, బి.సి.హెచ్. పోలయ్య, బి. పాండురంగయ్య, హనుమంతయ్య, ఎస్కే పీరా, ఓ. సత్యం, టి. సల్మాన్ తదితర పెన్షనర్లు పాల్గొన్నారు. అలాగే పెన్షనర్ల సంఘ నాయకులు కూడా పాల్గొన్నారు.....

# సినిమా



## ఎస్వీ రంగారావు జీవితంలో ఇంత జరిగిందా..!

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన మహానటుడు ఎస్వీ రంగారావు. ఆయన మరణించి అర్ధ శతాబ్దం గడిచినా, ఆయన చేసిన పాత్రలు, చూపిన నటన నేటికీ సినీ అభిమానుల మదిలో నిలిచి ఉన్నాయి. పాత్రలో జీవించే నటుడిగా పేరుగాంచిన ఎస్వీఆర్, తన కెరీర్‌లో ఎన్నో అద్భుతమైన పాత్రలను పోషించారు. నర్తనశాల చిత్రంలోని కీచకుడి పాత్రకు జకార్తాలో జరిగిన ఆఫ్రో ఏషియన్ సినిమా ప్రదర్శనలో ఉత్తమ నటుడి అంతర్జాతీయ అవార్డును అందుకున్న ఏకైక భారతీయ నటుడిగా పేరు తెచ్చుకున్నారు. ఎస్వీఆర్ కేవలం హీరోలతో సమానమైన ప్రాధాన్యత ఉన్న పాత్రలను మాత్రమే ఎంచుకునేవారు. ఆయన కోసం దర్శకులు ప్రత్యేకంగా పాత్రలను, రచయితలు భారీ డైలాగులను రాసేవారు. షావుకారు సినిమాతో సున్నపు రంగడు పాత్రలో మెప్పించిన ఎస్వీఆర్, ఆ తర్వాత జానపద, పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో అద్భుతమైన నటనను ప్రదర్శించారు. 1950ల నుంచి 1970ల వరకు తెలుగు, తమిళ భాషల్లో ఆయన లేని సినిమాను ఊహించడం కష్టంగా ఉండేది. శివాజీ గణేషన్ వంటి నటులు కూడా ఎస్వీఆర్ తో నటించేటప్పుడు అప్రమత్తంగా ఉండేవారంటే ఆయన నటన స్థాయిని అర్థం చేసుకోవచ్చు. అయితే, ఆయన వ్యక్తిగత జీవితం అనేక సవాళ్లతో నిండి ఉండేది. తన మనసుకు నచ్చిన రీతిలో వ్యవహరించే చిన్నపిల్లవాడి మనస్తత్వం ఆయనది. కోపం త్వరగా వచ్చి, అంతే త్వరగా చల్లారే స్వభావం. ఈ పరిస్థితులన్నీ ఇంట్లో ఘర్షణ వాతావరణాన్ని సృష్టించాయి. ఈ వ్యక్తిగత సమస్యలు, అలవాట్లు ఆయన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపాయి. ఒకసారి హైదరాబాద్‌లో షూటింగ్‌లో ఉండగా గుండెపోటు రావడంతో ఉస్మానియా హాస్పిటల్‌లో చికిత్స చేయించుకున్నారు. విశ్రాంతి తీసుకోవాలని, మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని వైద్యులు సూచించినా, ఎస్వీఆర్ వాటిని పాటించలేదు. తన అలవాట్లను, షూటింగ్‌లను వదులుకోలేదు. ముఖ్యంగా, యశోద కృష్ణ సినిమాలో కంసుడి పాత్రను వదులుకోవడానికి ఆయన అంగీకరించలేదు. అనారోగ్యాన్ని పక్కనపెట్టి, నిర్మాతలను ఒప్పించి మరీ ఆ పాత్రను పోషించారు. సినిమా అయ్యాక అమెరికా వెళ్లి బైపాస్ సర్జరీ చేయించుకోవాలని పిల్లలు ఎంత ఒత్తిడి తెచ్చినా, యశోద కృష్ణ పూర్తయ్యాక వెళ్తానని వారిని ఒప్పించారు. 1974 జులై 18వ తేదీన ఆయన ఇంట్లోనే ఉన్నారు. మధ్యాహ్నం భోజనం చేసి విశ్రాంతి తీసుకున్నారు. సాయంత్రం 4:30 గంటల సమయంలో నిద్రలేవగా, ఇంట్లో ఏదో గొడవ.. ఎస్వీ రంగారావు గారు మద్యం సీసాతో బాత్‌రూమ్‌లోకి వెళ్లారు. మద్యం పూర్తిగా సేవించిన తర్వాత తూలుకుంటూ బయటకు వచ్చి దుస్తులు ధరిస్తుండగా తూలి మంచంపై పడిపోయారు. ఆయన మరణవార్త తెలియగానే రామానాయుడు, వి. మధుసూదనరావు వంటి సినీ ప్రముఖులు రంగారావు ఇంటికి చేరుకున్నారు. అయితే, మొదట్లో సతీమణి లీలావతి పార్థివ దేహాన్ని ఎవరినీ చూడనివ్వలేదు. జాతకాలు, పూజలు, వ్రతాలు నమ్మే ఆమె, తన గురువు మరణించిన వ్యక్తిని బతికించగలరని నమ్మింది. గురువు పాండిచ్చేరిలో ఉండటంతో, ఆయన వస్తే తన భర్త బతుకుతాడనే పిచ్చి భ్రమలో ఉండి, కనీసం శవాన్ని చూడటానికి కూడా అనుమతిని ఇవ్వలేదట. చివరికి గురువు ఫోన్‌లో దొరకకపోవడంతో చేసేదేమీ లేక పార్థివ దేహాన్ని మేడపై నుంచి కిందకు తెచ్చి ఇంటి ముందున్న వసారాలో ఉంచడానికి అంగీకరించారట. చెన్నైలోని కన్నిమ్మపేట శ్మశానవాటికలో రంగారావు గారి అంత్యక్రియలు జరిగాయి. తమిళ నటుడు శివాజీ గణేషన్, హీరోయిన్ వాణిశ్రీ వంటి అనేక మంది సినీ ప్రముఖులు ఆయన అంతిమ దర్శనం కోసం బారులు తీరారు.



## పరగడుపున ‘ఈ నీరు’ తాగితే శరీరమంతా ఏసీలా చల్లబడుతుంది!



ఖరీదైన ఎనర్జీ డ్రింక్స్, జ్యూస్‌లతో పనిలేకుండా కేవలం రూ. 10 బడ్జెట్‌తోనే మీ ఆరోగ్యాన్ని కాపాడుకునే సూపర్ సమ్మర్ హ్యాక్ ఇది. సోంపులో ఉండే చలవ చేసే గుణాలు, ఎండుద్రాక్షలో ఉండే ఐరన్, పొటాషియం వంటి పోషకాలు శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడతాయి. మరి ఈ హెల్తీ డ్రింక్‌ను ఎలా తయారు చేసుకోవాలి? ఎవరెవరు దీనిని తాగకూడదో ఇప్పుడు వివరంగా చూద్దాం... శరీరం చల్లబడి ఎసిడిటీ మాయం వేసవిలో కడుపునొప్పి, గుండెల్లో మంట, ఎసిడిటీ సర్వసాధారణం. సోంపు గింజలలోని సహజసిద్ధమైన చల్లదనం కడుపులోని అధిక ఆమ్లాన్ని తగ్గిస్తుంది. ఎండుద్రాక్ష శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. ఈ రెండింటి కలయిక వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు, అల్సర్లు వేగంగా తగ్గుముఖం పడతాయి.

2. మలబద్ధకం నివారణ.. రక్తం శుద్ధి ఎండుద్రాక్షలో పీచుపదార్థం, సోంపులో జీర్ణ ఎంజైమ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ప్రేగుల కదలికలను సులువుగా మార్చి ఉదయమే కడుపు సాఫీగా అయ్యేలా చేస్తాయి. అంతేకాకుండా, ఇది రక్తంలోని మలినాలను తొలగించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది. దీనివల్ల ముఖంపై మొటిమలు, మచ్చలు తగ్గి చర్మం సహజంగా మెరుస్తుంది.

3. డీహైడ్రేషన్ నుండి రక్షణ వేసవిలో విపరీతంగా చెమట పట్టడం వల్ల శరీరం నుండి నీటితో పాటు సోడియం, పొటాషియం వంటి లవణాలు కోల్పోతాము. ఎండుద్రాక్షలో పొటాషియం, ఐరన్ మరియు సోంపులో మెగ్నీషియం ఉండటం వల్ల ఈ నీరు శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను పునరుద్ధరిస్తుంది. దీనివల్ల ఎండదెబ్బ తగలకుండా ఉండి.. అలసట, తలనొప్పి, కాలు నొప్పులు రావు.

4. బరువు తగ్గడానికి సహాయపడుతుంది సోంపు గింజలు మీ శరీర జీవక్రియను పెంచుతాయి. ఇది కడుపు నిండిన అనుభూతిని ఇవ్వడం వల్ల పదేపదే జంక్ ఫుడ్ తినాలనే కోరిక తగ్గుతుంది. ఉదయాన్నే పరగడుపున ఈ నీటిని తాగి, ఒక 30 నిమిషాలు వాకింగ్ చేస్తే నెలలో సులభంగా 2 కిలోల వరకు బరువు తగ్గొచ్చు.

తయారు చేసుకునే విధానం

ఒక గ్లాసు ప్యూర్ వాటర్‌లో 10 నుండి 15 నల్ల ఎండుద్రాక్షలను, ఒక టేబుల్ స్పూన్ సోంపు గింజలను వేసి రాత్రంతా నానబెట్టండి.

ఉదయాన్నే నిద్రలేవగానే ఆ నీటిని వడకట్టి పరగడుపున తాగాలి.

నానిన ఎండుద్రాక్షలను, సోంపును పారేయకుండా నమిలి తినేయడం వల్ల పూర్తి ఫైబర్ శరీరానికి అందుతుంది.

గమనిక: ఈ నీటిని ఫ్రిజ్‌లో పెట్టకూడదు, తాజాగా ఉన్నప్పుడే తాగాలి. ఇందులో ఉప్పు లేదా అదనపు చక్కెర కలపకూడదు.

ఎవరు తాగకూడదు? డయాబెటిస్ ఉన్నవారు: రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు దీనిని తాగే ముందు వైద్యులను సంప్రదించాలి. ఎందుకంటే ఎండుద్రాక్షలో సహజ సిద్ధమైన గ్లూకోజ్ ఉంటుంది.

విరేచనాలు ఉంటే: మీకు ఇప్పటికే మోషన్స్ లేదా విరేచనాలు అవుతుంటే.. రెండు రోజుల పాటు ఈ నీటిని తాగడం ఆపేయాలి. రోజుకు ఒక గ్లాసు మాత్రమే తాగాలి, అంతకంటే ఎక్కువ తాగితే కడుపు ఉబ్బరానికి దారితీయవచ్చు.

మార్కెట్లో దొరికే కెమికల్ ఎనర్జీ డ్రింక్స్‌కు బదులుగా, కేవలం పది రూపాయల వంటింటి వస్తువులతో ఈ వేసవిలో మూడు నెలల పాటు ‘కిస్మిస్–సోంపు నీరు’ తాగడం అలవాటు చేసుకోండి. ఇది మీ కడుపును చల్లగా ఉంచడమే కాకుండా పూర్తి ఆరోగ్యాన్ని మీ చేతుల్లో పెడుతుంది.

గమనిక: ఈ కథనంలోని అంశాలు అంతర్జాలంలో అందుబాటులో ఉన్న సమాచారం, ఆయుర్వేద నిపుణుల సలహాల ఆధారంగా కేవలం మీ అవగాహన కోసం అందించబడ్డాయి. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుని సంప్రదించడం శ్రేయస్కరం.

## ఎండుద్రాక్ష, పాలు, కేవలం నెలరోజులు ఇలా తినండి.



ఎండుద్రాక్షను నీటిలోనే కాకుండా, రాత్రంతా పాలలో నానబెట్టి ఉదయాన్నే తీసుకోవడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. పాలు, ఎండుద్రాక్షల కలయిక వల్ల శరీరానికి కాల్షియం, ప్రోటీన్, ఐరన్, ఫైబర్ పుష్కలంగా అందుతాయి. ఇది ఎముకలను బలోపేతం చేసి మహిళల్లో బోలు ఎముకల వ్యాధిని నివారిస్తుంది. అలాగే, రక్తహీనత, మలబద్ధకం, అధిక రక్తపోటు వంటి సమస్యలను నియంత్రించడంలో సహాయపడుతుంది. పూర్తి ప్రయోజనాలేంటో ఇప్పుడు చూద్దాం..ఎముకల బలానికి అమృతం:

పాలు, ఎండుద్రాక్ష రెండింటిలోనూ కాల్షియం, ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఎముకలు బలహీనంగా ఉన్నవారు లేదా కీళ్ల నొప్పులతో బాధపడేవారు ఒక నెల పాటు పాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవాలి. ఇది మహిళల్లో వచ్చే బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని సమర్థవంతంగా నివారిస్తుంది.

రక్తహీనత, రక్తపోటుకు చెక్:

ఎండుద్రాక్షలో ఐరన్, పొటాషియం కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. రాత్రంతా పాలలో నానబెట్టడం వల్ల ఇందులోని పోషకాలను శరీరం త్వరగా గ్రహిస్తుంది. కేవలం నెల రోజుల పాటు దీనిని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో రక్తం పెరిగి రక్తహీనత తగ్గుతుంది. అలాగే, ఇందులోని పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

జీర్ణక్రియ మెరుగుపడుతుంది:

ఎండుద్రాక్షలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. పాలలో నానబెట్టడం వల్ల ఇవి మరింత మృదువుగా మారి, పేగులకు అంటుకోకుండా మలబద్ధకం సమస్యను దూరం చేస్తాయి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో వీటిని తినడం వల్ల పొట్టలోని మంచి బ్యాక్టీరియా (+బ్ ధ్ఖువ్ఙవతీఖు) మెరుగై, జీర్ణక్రియ రేటు పెరుగుతుంది.

గుండె ఆరోగ్యం, అందమైన చర్మం:

ఎండుద్రాక్షలో ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే, ఇందులోని ముఖ్యమైన నూనెలు చర్మం పొడిబారడం, మొటిమలు, హైపర్ పిగ్మెంటేషన్ వంటి చర్మ సమస్యలను నయం చేసి ముఖాన్ని కాంతివంతంగా మారుస్తాయి. అధిక ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఈ మిశ్రమం ఎక్కువ సమయం కడుపు నిండుగా ఉంచుతుంది. ఫలితంగా బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది బాగా పనిచేస్తుంది. కేవలం ఒక నెల పాటు ఈ నియమాన్ని పాటిస్తే మీ ఆరోగ్యంలో ఊహించని మార్పులను గమనించవచ్చు.

## మరి ఆ ఇద్దరి ఎంపికలో అసలు మతలబు ఏంటి?

ఆఫ్ఘనిస్తాన్‌తో స్వదేశంలో జరగబోయే మూడు వన్డేల సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మంగళవారం రాత్రి జట్టును ప్రకటించింది. యువ సంచలనం శుభ్‌మన్ గిల్ సారథ్యంలో, శ్రేయస్ అయ్యర్ వైస్ కెప్టెన్‌గా సరికొత్త వ్యూహాలతో బరిలోకి దిగుతున్న ఈ జట్టు ఎంపిక ఇప్పుడు పెద్ద వివాదానికి దారితీసింది. 2027 వన్డే ప్రపంచకప్ లక్ష్యంగా కొత్త ప్రయోగాలకు తెరలేపామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ చెబుతున్నప్పటికీ, కొందరు ఆటగాళ్ల పట్ల అనుసరించిన వైఖరి చూస్తుంటే సెలెక్షన్ కమిటీలో అంతర్గత రాజకీయం నడుస్తోందా అనే అనుమానాలు బలపడుతున్నాయి. ఫామ్‌లో ఉన్న సీనియర్లను, దేశీవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్న ఆటగాళ్లను కాదని కొందరిని పక్కనబెట్టడం క్రికెట్ వర్గాల్లో కలకలం రేపుతోంది. ముఖ్యంగా భారత జట్టులో చోటు దక్కించుకోవడానికి వంద శాతం అర్హత ఉన్న ఆ నలుగురు క్రికెటర్ల పరిస్థితి ఇప్పుడు అభిమానులను సైతం కలచివేస్తోంది.అక్షర్ పటేల్‌పై వేటు.. కొత్త ప్రయోగాల వెనుక ఆంతర్యమేమిటి..?

భారత జట్టు నమ్మకమైన ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను ఈ సిరీస్ నుంచి అకస్మాత్తుగా తప్పించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అతని స్థానంలో విదర్భ తరపున దేశీవాళీ క్రికెట్‌లో రాణిస్తున్న హర్ష్ దూబేకు సెలెక్టర్లు అవకాశం కల్పించారు. హర్ష్ దూబే ఇప్పటివరకు 30 లిస్ట్–ఏ మ్యాచ్‌లలో 31 వికెట్లు తీసి, బ్యాటింగ్‌లో రెండు అర్ధసెంచరీలతో 296 పరుగులు చేశాడు. అతని రికార్డు బాగానే ఉన్నప్పటికీ, అనుభవజ్ఞుడైన అక్షర్‌ను తప్పించాల్సిన అవసరం ఏమొచ్చిందనేది మింగుడుపడటం లేదు. రాబోయే ప్రపంచకప్ కోసం ప్రత్యామ్నాయాలను పరిశీలించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అగార్కర్ సమర్థించుకుంటున్నా, అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా రాణిస్తున్న అక్షర్‌ను ఇలా పక్కనబెట్టడం చర్చనీయాంశంగా మారింది.మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిపై మళ్లీ నిర్లక్ష్యం..

ఇటీవలి కాలంలో అద్భుతమైన బౌలింగ్‌తో ప్రత్యర్థులను వణికించిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి సైతం ఈ వన్డే జట్టులో చోటు దక్కలేదు. భారత్ తరపున ఆడిన గత 4 ఇన్నింగ్స్‌ల్లోనే 10 వికెట్లు పడగొట్టి సత్తా చాటిన ఈ స్పిన్నర్‌ను గాయాలు, ఫామ్ నెపంతో దూరం పెట్టారు. ప్రస్తుతం జరుగుతున్న లీగ్ మ్యాచ్‌ల్లోనూ వరుణ్ అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నప్పటికీ, సెలెక్టర్లు అతని ప్రతిభను గుర్తించకపోవడం వెనుక బలమైన శక్తులు పనిచేశాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

పర్పుల్ క్యాప్ వీరుడు భువనేశ్వర్ కుమార్‌కు ఘోర అన్యాయం..

ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో సంచలన బౌలింగ్‌తో పర్పుల్ క్యాప్‌ను తనవద్దే ఉ



ంచుకున్న సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌కు మరోసారి మొండిచేయి ఎదురైంది. ఈ సీజన్‌లో 13 ఇన్నింగ్స్‌లలో ఏకంగా 24 వికెట్లు పడగొట్టి టాప్ వికెట్ టేకర్‌గా దూసుకుపోతున్న భువీని పరిమిత ఓవర్ల క్రికెట్‌లోకి తిరిగి తీసుకుంటారని అందరూ భావించారు. స్వింగ్ బౌలింగ్‌తో పవర్‌ప్లేలో వికెట్లు తీయగల సమర్థుడైన భువనేశ్వర్‌ను వైట్ బాల్ క్రికెట్ నుంచి పూర్తిగా దూరం పెట్టాలనే సెలెక్టర్ల మొండి వైఖరి నెటిజన్ల ఆగ్రహానికి కారణమవుతోంది.పరుగుల యంత్రం రజత్ పాటిదార్‌ను తొక్కేస్తున్నారా?

మిడిల్ ఓవర్లలో దంచి కొట్టే బ్యాటర్ రజత్ పాటిదార్‌ను కూడా సెలెక్టర్లు పూర్తిగా విస్మరించారు. దేశీవాళీ క్రికెట్‌లో 67 లిస్ట్–ఏ మ్యాచ్‌లలో 4 శతకాలు, 13 అర్ధశతకాలతో 2,278 పరుగులు చేసిన ఘనమైన రికార్డు పాటిదార్ సొంతం. దీనికి తోడు ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌లలోనూ తన బ్యాట్‌తో పరుగుల సునామీ సృష్టిస్తున్నాడు. ఇంతకంటే ఒక బ్యాటర్ జట్టులోకి రావడానికి ఇంకేం నిరూపించుకోవాలో సెలెక్టర్లకే తెలియాలి. స్థిరమైన ఫామ్‌లో ఉన్న ఇలాంటి ఆటగాడిని పక్కనబెట్టడం వెనుక సెలెక్షన్ పాలిటిక్స్ స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శకులు మండిపడుతున్నారు. భవిష్యత్తు అవసరాల పేరుతో ప్రతిభ గల ఆటగాళ్లను బలిపశువులను చేయడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆఫ్ఘనిస్తాన్‌తో సిరీస్‌లో ఈ నలుగురు ఆటగాళ్లకు అవకాశం ఇచ్చి ఉంటే వారి కెరీర్‌కు ఎంతో ప్లస్ అయ్యేది. ఇప్పటికైనా సెలెక్షన్ కమిటీ ఇలాంటి పక్షపాత ధోరణులను వీడి, ఆటగాళ్ల ఫామ్‌ను, అర్హతను మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటే భారత క్రికెట్‌కు మేలు జరుగుతుందని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

కృష్ణా సంపుటి : 02 సంచిక : 175 గురువారం 21- 05 - 2026 పేజీలు : 4 వెల. 2



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్


తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


ఈ నెల 23 వ తేదీన అనగా శనివారం రోజున పల్నాడు జిల్లా క్రోసూరు మండలం లో క్రైమ్ కౌంటర్ దిన పత్రిక ఎడిటర్ మరియు CEO గారైన గౌరవ కటికల వర ప్రసాద్ గారి గృహం నందు జరుగనున్న వారి ప్రియతమ తండ్రి కీ. శే. కటికల నాగయ్య గారి పెద్ద ఖర్మ కార్యక్రమం జరుగును కావున పాత్రికేయులు అందరం ఈ కార్యక్రమానికి వచ్చి వారి కుటుంబాన్ని దర్శించి మీ వెనుక మేమున్నాము అని ధైర్యం చెప్పి వారికి వారి కుటుంబానికి ఓదార్పు అందిద్దాం మరియు కీ. శే. కటికల నాగయ్య గారి పవిత్ర ఆత్మకు నివాళులర్పిద్దాం.

## కష్ట కాలం లో వెంట వచ్చి నిలబడేవాడే నిజమైన స్నేహితుడు....

## ముదినేపల్లి సెంటర్లో వాజ్ పేయి,ఎన్.టీ.అర్.విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు కోరిన ఎన్.డీ.ఏ.కూటమి నాయకులు



**ఏలూరు జిల్లా ముదినేపల్లి:::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::** ముదినేపల్లి సెంటర్లో వాజ్ పేయి,ఎన్.టీ.అర్.విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు కోరిన ఎన్.డీ.ఏ.కూటమి నాయకులు ముదినేపల్లిలో బి.జే.పీ.పార్టీ కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం మాజీ ప్రధాని వాజ్ పేయి,విగ్రహాన్ని నిర్మించాలని ఇచ్చిన పిలుపు మేరకు వాజ్ పేయి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు, మరియు తెలుగుదేశం పార్టీ స్థాపించి ప్రజల మనస్సులో సుస్థిర స్థానం సంపాదించిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టీ.రామారావు విగ్రహాలు పెట్టటానికి కైకలూరు నియోజక వర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాలతోనూ,ఎన్.డీ.ఏ.కూటమి నాయకులు,కార్యకర్తల సహకారంతో ముదినేపల్లి సెంటర్లో ఏర్పాటు చేయటానికి అనుమతులు కొరకు ముదినేపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం లో కూటమి నాయకులు మర్యాద పూర్వకంగా కలసి మాజీ ప్రధానమంత్రి స్వర్గీయఅటల్ బిహారి వాజ్ పేయి విగ్రహం, మరియు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాల్సిందిగా ముదినేపల్లి మండల తహసీల్దార్ లతీఫ్ పాషా కి వినతి పత్రం సమర్పించి, అనుమతులు మంజూరు చేయించ వలసినదిగా కోరిన ఎన్.డీ.ఏ.కూటమి నాయకులకు, తనవంతుగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి అనుమతులు మంజూరు చేస్తానని మండల తహసీల్దార్ కూటమి నాయకులకు చెప్పారు.ఈ కార్యక్రమం లో బి.జే.పీ.పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణారావు, మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యుడు భుజంగ వెంకట నరసింహారావు, మండల ఉపాధ్యక్షుడు నచిరెడ్డి వెంకన్న, బండారు పాండురంగారావు, తలగడదీవి శివరామకృష్ణ, కొల్లిపర నాగరాజు, రెడ్డి నాగలక్ష్మి, రెడ్డి తాతారావు, తెలుగుదేశం నాయకులు ఈడే సుధాకర్, జనసేన నాయకులు గుడిసేవ సురేష్, మరియు ఎన్.డీ.ఏ.కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీవారి సర్వదర్శనానికి 14 గంటలు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 20:** తిరుమలలో మంగళవారం కూడా భక్తుల రద్దీ కొనసాగింది. వేసవి సెలవులు చివరిదశకు చేరుకుంటున్న క్రమంలో గత శుక్రవారం నుంచి భక్తుల రద్దీ నెలకొన్న విషయం తెలిసిందే. అదనపు ఈవో వెంకయ్య చౌదరి వివిధ విభాగాల అధికారులను నిరంతరాయంగా అప్రమత్తం చేస్తూ ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా క్యూలైన్లను వేగంగా ముందుకు కదిలిస్తున్నారు. క్యూల్లో ఎక్కడా ఖాళీలు లేకుండా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.





## జై భీమ్ భవన నిర్మాణానికి ఆర్ధిక సహాయం అందించిన కోటప్రోలు కృష్ణ

**ఏలూరు జిల్లా ముదినేపల్లి:::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::** జై భీమ్ భవన నిర్మాణానికి ఆర్ధిక సహాయం అందించిన కోటప్రోలు కృష్ణ ముదినేపల్లిలో జై భీమ్ భవన నిర్మాణం పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణం దళిత సంఘం ఆధ్వర్యంలో నిర్మించేందుకు,

చదువే మీకు ఆస్తి అని.పుస్తకాల ముందు తలలు వంచండి అని చెప్పినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాటలు స్ఫూర్తిగా యువత ఆదర్శ గా తీసుకోవాలని బి.జె.పి. నాయకులు కోటప్రోలు కోరారు.కోటప్రోలు కృష్ణ 25 వేల రూపాయలు విరాళం జై భీమ్ భవన నిర్మాణానికి తనవంతు ఆర్ధిక సహాయం అందించారు. ఈ భవనం ఎంతోమంది పేద, దళిత విద్యార్థులకి ఉపయోగకరంగా ఉండాలని, అంబేద్కర్ మాటలు స్ఫూర్తిగా తీసుకుని యువకులు ఉన్నత విద్య వైపు నడవాలని,భవితరాలకు తెలియచేప్పేలా సుందరంగా,రమణీయవంతంగా ఈ జై భీమ్ భవనం నిర్మించాలని కోటప్రోలు కృష్ణ కోరారు.. ఈ సందర్భంగా రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు సేవా బాబురావు పెద్దిరాజు కొప్పుల నాగరాజులకు విరాళం అందిస్తూ భవన నిర్మాణంలో అన్ని విధాలుగా తమవంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. నిన్న జరిగినటువంటి బి.జె.పి. ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో దళిత హక్కుల డప్పుల సభకు వచ్చినటువంటి ఎస్సీ సోదరులందరికీ కూడా కృతజ్ఞతలు తెలియచేసారు.

## జిల్లా ఎన్నికల అధికారి సమావేశంలో పాల్గొన్న కైకలూరు నియోజకవర్గం



**ఏలూరు జిల్లా కైకలూరు::: క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::** జిల్లా ఎన్నికల అధికారి సమావేశంలో పాల్గొన్న కైకలూరు నియోజకవర్గం నాలుగుమండలాల బూత్ లెవెల్ ఇంచార్జ్ లు ఎన్నికల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 ఏలూరు జిల్లా, ఏలూరు డివిజన్, కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గం కైకలూరు మండలంలో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మరియు సహాయక ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి అధ్యక్షతన తాసిల్దార్ కార్యాలయంలో కైకలూరు నియోజకవర్గంలో గల పొలిటికల్ పార్టీ ప్రతినిధులకు స్పెషల్ ఇంటెన్సర్ 2026 గురించి జరిగిన సమావేశంలో పాల్గొన్న బిజెపి నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ (బి.ఎల్.ఏ. 1)గా కోటప్రోలు కృష్ణ, ముదినేపల్లి మండల ఇంచార్జ్ (బి.ఎల్.ఏ. 2)గా బి.బి.వి. నరసింహారావు, కొల్లిపర నాగరాజు,కైకలూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనీర్ వీరమల్లు నరసింహారావు,తెలుగుదేశం, జెనసేన,వై.ఎస్.అర్.సీ.పీ.పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

## ప్రేమ జంటకు కుల పెద్దల జరిమానా



**క్రైం కౌంటర్ న్యూస్ మే 20:** ప్రేమ వివాహం చేసుకున్నారంటూ ఓ జంటతోపాటు ఆ కుటుంబాన్ని కుల పెద్దలు వెలేశారు. అంతేకాకుండా.. గ్రామ ప్రజలపై కూడా కుల పెద్దలు తీవ్ర ఆంక్షలు విధించారు. పోలీసులకు ఆ జంట ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు స్పందించి తమకు న్యాయం చేయాలని ఆ జంట విజ్ఞప్తి చేస్తోంది. ఈ దారుణమైన ఘటన ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం శ్రీరాంపురం గ్రామంలో చోటు చేసుకుంది. ఈ గ్రామానికి చెందిన నాగలక్ష్మిని తేజ అనే వ్యక్తి ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరి కులాలు వేరు కావడంతో.. ఆ గ్రామంలోని కుల పెద్దలు ఆగ్రహించారు. దీంతో ఆ జంటతోపాటు నాగలక్ష్మి కుటుంబాన్ని వెలివేశారు. వారికి ఎటువంటి సాయం చేయరాదని గ్రామ ప్రజలకు కుల పెద్దలు నిబంధన విధించారు. ఈ నిబంధన అతిక్రమిస్తే.. రూ. 2 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని గ్రామ ప్రజలను హెచ్చరించారు.

ఈ నేపథ్యంలో ఈ ప్రేమ జంట మరో ఉరు వెళ్లి జీవనం కొనసాగిస్తోంది. ఇటీవల ఈ జంటకు బాబు జన్మించాడు. దీంతో బాబు బారసాలకు రావాలంటూ ఆ ఉరిలోని బంధువుల ఇళ్లకు వెళ్లి ఆ జంట స్వయంగా ఆహ్వానించింది. ఆ బారసాలకు వెళ్లకూడదంటూ గ్రామస్తులకు కుల పెద్దలు చాటింపు ద్వారా ప్రకటించారు. అయితే నిబంధనలు అతిక్రమించి ఉరిలోకి ప్రవేశించారని.. రూ. 2 లక్షల జరిమానా చెల్లించాలంటూ ఆ జంటకు కుల పెద్దలు జరిమానా విధించారు. దీంతో మైలవరం పోలీసులను ఆ జంట ఆశ్రయించింది. పోలీసులకు ఫిర్యాదు చేసినా వారి నుంచి స్పందన కరువైందని ఆ జంట ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంలో స్పందించి తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆ జంట విజ్ఞప్తి చేసింది.


## అమెరికాలో రోడ్డు ప్రమాదం.. బాపట్ల యువకుడి మృతి

**క్రైం కౌంటర్ న్యూస్ మే 20:** అమెరికాలో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాపట్లకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి చెందాడు. బాపట్ల కొత్త బస్టాండ్ దగ్గర నివాసం ఉంటున్న ఆవుల శ్రీనివాసరావు పెద్దకుమారుడు ఆవుల పూర్ణగోపి (35) అమెరికాలోని న్యూ మెక్సికోలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. తండ్రి ఇండియన్ ఆర్మీలో పని చేసి రిటైరయ్యాడు. ఇటీవల ఆయన చిన్న కుమారుడు, భార్యతో కలిసి అమెరికాకు వెళ్ళాడు. మంగళవారం పూర్ణగోపి తన కారులో కుటుంబంతో కలిసి వెళుతుండగా, వారు ప్రయాణిస్తున్న కారును వెనుక నుంచి మరొక వాహనం ఢీకొట్టింది. దీంతో పూర్ణగోపి మృతి చెందగా, తండ్రి శ్రీనివాసరావుకు తీవ్రగాయాలయ్యాయి. మృతుడి తల్లికి, తమ్ముడికి గాయాలు అయ్యాయి.




# లింక్ డాక్యుమెంట్లు లేకుంటే స్వీయ ధ్రువీకరణ

**క్రైం కౌంటర్ న్యూస్ మే 20:** గ్రామకంఠం భూముల్లోని ఇళ్లు, నివాస స్థలాల రిజిస్ట్రేషన్‌లోని సంక్లిష్టతలను తొలగిస్తూ సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. వెబ్‌ల్యాండ్ రికార్డు ప్రాతిపదికన, గ్రామకంఠంలోని భూముల సర్వే నంబర్లు నిషేధ జాబితాలో ఉన్నా, అందులో నివాసాలు, ఖాళీ ఇంటిస్థలాలు, వారసత్వంగా వచ్చిన భూములు ఉంటే, నిర్దిష్ట డాక్యుమెంట్లను పరిగణనలోకి తీసుకొని రిజిస్ట్రేషన్ చేయాలని సోమవారం రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ మార్గదర్శకాలు జారీ చేశారు. అయితే, ఈ అంశానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా అవే మార్గదర్శకాల అమలుకు మంగళవారం ఉత్తర్వులు (జీవో నం. 297) జారీ చేశారు. గ్రామకంఠంలోని నివాస స్థలాలు, ఇళ్ల రిజిస్ట్రేషన్లకు అనుమతిస్తూ 2015 నుంచి ఇచ్చిన జీవోలు 187, 361తోపాటు, 2023 మార్చి 31, ఈ ఏడాది ఫిబ్రవరి 17న ఇచ్చిన సర్క్యులర్ మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకొని రిజిస్ట్రేషన్లు చేయాలని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖలకు దిశానిర్దేశం చేశారు. వెబ్‌ల్యాండ్ రికార్డు ప్రకారం ఓ ఆస్తి గ్రామకంఠం సర్వే నంబర్‌లో ఉంటే దాని సంబంధం లేకుండా, అది నిషేధ జాబితాలో ఉన్నప్పటికీ ఆ ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయాలి. గ్రామకంఠం సర్వే నంబర్‌లో ఉన్న ఆస్తికి లింకు డాక్యుమెంట్ ఉంటే దాని ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాలి. గ్రామకంఠం లోని నివాసిత ప్రాంతం లో ఉన్న ఆస్తికి ఎలాంటి లింకు డాక్యుమెంట్ లేకున్నా , ఆస్తిపన్ను రశీదును ప్రామాణికంగా తీసుకుని రిజిస్ట్రేషన్ చేయాలి. పట్టణ గ్రామకంఠాల పరిధిలో వారసత్వంగా వచ్చిన ఇంటి స్థలాలు ఉండి, అవి



సుదీర్ఘకాలం ఖాళీగా ఉండి, వాటికి ఎలాంటి లింకు డాక్యుమెంట్స్, ఆస్తిపన్ను రశీదులు లేకున్నా ఆ భూమికి సంబంధించి ఖాళీస్థలం పన్ను రశీదు, ఇతర డాక్యుమెంట్లను పరిగణనలోకి తీసుకోవాలి. డాక్యుమెంట్లు లేనప్పుడు.. ఆ భూమి, లేదా ఆస్తి తనకు వారసత్వంగా వచ్చిందని, అది తన పొజిషన్‌లోనే ఉందని, నిషేధ జాబితాలో లేదని సంబంధిత వ్యక్తి నుంచి స్వీయ ధ్రువీకరణ తీసుకోవాలి.

# మత్స్యకార కుటుంబంతో కలిసి బాబు భోజనం



**క్రైం కౌంటర్ న్యూస్ మే 20:** మత్స్యకార సేవలో' కార్యక్రమంలో భాగంగా తుమ్మలపెంట గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కొద్దిసేపు కలియతిరిగారు. స్థానికంగా ఉన్న చేపల మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ చేపలు విక్రయించే మహిళలతో కొద్దిసేపు మాట్లాడారు. వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అక్కడే స్థానిక మత్స్యకారుడు తానంగారి బాబుతో సీఎం ముచ్చటించారు. వారి జీవనోపాధి, చేపల వేట పరిస్థితులు, మార్కెట్లో విక్రయాలు, స్థానికంగా లభించే చేపల రకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారుడు తానంగారి బాబు, ఆయన కుమారుడు గిరిలు చంద్రబాబును తమ ఇంటికి ఆహ్వానించారు. అందుకు సమ్మతించిన సీఎం.. అక్కడి చేపల మార్కెట్ నుంచి చేపలు కొనుగోలు చేసి తానంగారి బాబు ఇంటికి తీసుకెళ్లారు. ఈ చేపలతో తానంగారి బాబు సతీమణి వెంకమ్మ కూర వండారు. ఈ సమయంలో చంద్రబాబు కూడా వంటి గదిలోనే ఉండి కూర వండే విధానాన్ని పరిశీలించారు. కొద్దిసేపు గరిట కూడా తిప్పడం విశేషం. ఈ చేపల కూరతోనే తానంగారి బాబు కుటుంబ సభ్యులతో కలిసి చంద్రబాబు కింద కూర్చొని భోజనం చేశారు. ఆ కుటుంబ సభ్యులందరికీ చంద్రబాబే స్వయంగా చేపల కూర వడ్డించారు. ఇటీవల బిడ్డకు జన్మనిచ్చిన వెంకమ్మ కుమార్తెతో మాట్లాడిన చంద్రబాబు.. తల్లీబిడ్డ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తానంగారి బాబు కుటుంబంతో కలిసి సీఎం గ్రూప్ ఫొటో దిగారు.మత్స్యకారుల మనస్సులు గెలుచుకోవడం లక్ష్యంగా సీఎం చంద్రబాబు నెల్లూరు పర్యటన సాగింది. ఆసాంతం మత్స్యకారులతో ఆయన మమేకమయ్యారు. వారితో కలివిడిగా గడిపారు. వారు తినే ఆహారమే తానూ తీసుకున్నారు. జువ్వలదిన్నె విషయంలో వైసీపీ నేతలు కొంతకాలంగా విష ప్రచారం సాగిస్తున్నారు. దానివల్ల రేగిన ఆలజడిని మత్స్యకారుల మనస్సులనుంచి తీసివేసి.. ఆశను వారిలో నింపడానికి తన పర్యటనలో ఆయన ప్రయత్నించి.. చాలావరకు విజయం సాధించారు. మన తీరంపై పక్క రాష్ట్రాల చొరబాట్లకు కట్టడిచేస్తామని హామీ ఇవ్వడం ద్వారా మత్స్యకారుల్లో ధైర్యం నింపారు.

# అమరావతిలో ప్రజాప్రతినిధుల నివాసాలు సిద్ధం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 20:** రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న ప్రభుత్వ భవనాలు ఒక్కొక్కటిగా నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి వస్తున్నాయి. కిందటేడాది సీఆర్డీఏ భవనం అందుబాటులోకి రాగా ఇప్పుడు ప్రజా ప్రతినిధుల క్వార్టర్స్ అందుబాటులోకి వస్తున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన 23 నెలల్లోనే రికార్డు వేగంతో వీటిని పూర్తి చేసి అన్ని హంగులతో ఈ అపార్ట్‌మెంట్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. మరో వారం పది రోజుల్లో వీటిని జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్(జీఏడీ)కి అప్పగించనున్నారు.

పునర్నిర్మాణ పనులు ప్రారంభమైన తరువాతే

2024లో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే వీటి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు స్వయంగా భవనాలను పరిశీలించి తొమ్మిది నెలల్లో వాటిని పూర్తి చేసి తమకు అప్పగించాలని కోరారు. అయితే ప్రధాని చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యే వరకూ వీటి పనులు అంతగా సాగలేదు. నిజానికి 2019 నాటికే ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు సంబంధించిన ఆరు అపార్ట్‌మెంట్లు 85 శాతం పనులు పూర్తి చేసుకున్నాయి. అయితే అత్యంత కీలకమైన ఇంటీరియర్, గార్డెనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనులు కొంత మేర పెండింగులో ఉన్నాయి. వీటితోపాటు సీవరేజ్ ట్యాంకు నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. వీటన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు.ఎమ్మెల్సీ క్వార్టర్స్‌కు సంబంధించిన ఆరు అపార్ట్‌మెంట్ల నిర్మాణం 2019 నాటికి సివిల్ వర్కులను కూడా పూర్తి చేసుకోలేదు. మొండి గోడలతో ఉన్న వీటిని కూటమి ప్రభుత్వం వచ్చాక 23 నెలల్లో దాదాపుగా పూర్తి చేశారు. బయట రంగులు వేసే పనులు జరుగుతున్నాయి. స్విమ్మింగ్ పూల్, క్లబ్ హౌస్, వైద్య సదుపాయాలతోపాటు, ఆరోగ్య, వ్యాయామ కేంద్రం వంటి అత్యాధునిక సదుపాయాలు ఎన్నో సిద్ధం చేశారు.



సీడ్ యాక్సిస్ రోడ్డుకు పక్కనే...

ప్రజా ప్రతినిధుల కోసం నిర్మించిన ఈ భవనాలు సీడ్ యాక్సిస్ రోడ్డును అనుకుని ఉంటాయి. మొత్తం నాలుగు వరుసల్లో 12 అపార్టుమెంట్లను నిర్మించారు. ప్రతి అపార్ట్‌మెంటులో ఫ్లోరుకు 2 ఫ్లాట్లు ఉంటాయి. ఒక్కో ఫ్లాట్ 3,500 చ.అడుగుల విస్తీర్ణం ఉంటుంది. ఒక్కో అపార్ట్‌మెంట్‌లో 24 ఫ్లాట్ల చొప్పున మొత్తం 288 మంది ప్రజా ప్రతినిధులకు సరిపోతాయి. ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీలో 175 మంది, శాసన మండలిలో 60 మంది ప్రజా ప్రతినిధులు... కలిపి మొత్తం 235 మంది ఉన్నారు. ప్రతి ఫ్లాటులో మూడు బెడ్రూములు, ఆఫీస్ రూము, విజిటర్స్ లాంజ్, కిచెన్, ఓపెన్ హాలు ఉన్నాయి. ఈ భవనాలన్నింటినీ షీర్ వాల్ టెక్నాలజీతో నిర్మించారు. వీటిని గ్రీన్ ఎనర్జీ బిల్డింగులుగా మార్చేందుకు భవనాలపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తున్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి అనగాని సత్యప్రసాద్



**క్రైం కౌంటర్ న్యూస్ మే 20:** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే సామాన్య భక్తులకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. తిరుమల శ్రీవారిని మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మంత్రికి వేదపండితులు ఆశీర్వచనం చేయగా, అధికారులు లడ్డూప్రసాదాలు అందజేశారు. దర్శనానంతరం ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలలో విపరీతమైన రద్దీ నెలకొందన్నారు. సామాన్య భక్తులకు వేగంగా దర్శనం చేయించాలని టీటీడీ బోర్డు సభ్యులు, ఈవో, అదనపు ఈవో తాపత్రయ పడుతూ తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కాగా, రాష్ట్రం బాగుండాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ విశేషంగా కృషి చేస్తున్నారని, స్వామి ఆశీస్సులతో పెట్టుబడులు కూడా చాలా వస్తున్నాయన్నారు.




## కానిస్టేబుల్ పోస్టుపై హైకోర్టు వ్యాఖ్యలు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 20:** తనపై నమోదైన చిన్న కేసు వివరాలు వెల్లడించలేదనే సాంకేతిక కారణంతో గిరిజన యువకుడికి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాన్ని నిరాకరించడాన్ని హైకోర్టు ధర్మాసనం తప్పుపట్టింది. అభ్యర్థి నేరచరిత్ర పరిశీలించేటప్పుడు అధికారులు యాంత్రికంగా వ్యవహరించకూడదని, నేర తీవ్రత, అభ్యర్థి నేపథ్యాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. పలు కేసుల్లో సుప్రీంకోర్టు ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పిందని గుర్తు చేసింది. సమాజంలో ఉన్నతవర్గాలకు చెందినవారు, తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటున్నవారు చట్టసభలకు పోటీ చేస్తున్నారని తెలిపింది. ప్రస్తుత కేసులో పిటిషనర్ పెంచలయ్య ఉద్యోగాన్ని కోల్పోతాననే భయంతో సమాచారాన్ని దాచిపెట్టి ఉండవచ్చని అభిప్రాయపడింది. పెంచలయ్య ఉద్యోగ అవకాశాన్ని దెబ్బతీసేందుకు ప్రత్యర్థులు కేసులో ఇరికించి ఉండవచ్చని పేర్కొంది. అయినా.. పెంచలయ్యను సంబంధిత కోర్టు నిర్దోషిగా ప్రకటించిందని గుర్తుచేసింది. చిన్న కారణంతో ఉద్యోగ అవకాశాన్ని నిరాకరిస్తే అణగారిన వర్గాలకు చెందిన యువత నేర ముఠాల వైపు మళ్లే ప్రమాదముందని అభిప్రాయపడింది. పిటిషనర్ ప్రయోజనాలు, వెయిటింగ్ పీరియడ్‌లో పెంచలయ్య ప్రవర్తను పరిగణనలోకి తీసుకుని కానిస్టేబుల్ పోస్టుకు అతని ఎంపికను రద్దు చేయడాన్ని చట్టవిరుద్ధమైనదిగా ప్రకటించింది. గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేసింది. పెంచలయ్యను 4 వారాల్లో పోలీస్ కానిస్టేబుల్ (సివిల్)గా నియమించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ సుభేందు సామంతతో కూడిన ధర్మాసనం ఇటీవల ఉత్తర్వులు ఇచ్చింది. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలేనికి చెందిన దొడ్ల పెంచలయ్య 2008 పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ ద్వారా ఎంపికయ్యారు. 2010లో గ్రామంలో జరిగిన చిన్న వివాదంలో పెంచలయ్యను నిందితుడిగా చేర్చారు. అదే ఏడాది డిసెంబరులో అటెస్టేషన్ ఫారమ్ నింపేటప్పుడు కేసు వివరాలు వెల్లడించలేదనే కారణంతో అధికారులు పెంచలయ్య ఎంపికను రద్దు చేశారు.

## రూ.లక్ష కోట్లతో ఉద్యాన పంటల అభివృద్ధి



**క్రైం కౌంటర్ న్యూస్ మే 20:** రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో.. 'రాయలసీమ సమీకృత ఉద్యాన అభివృద్ధి ప్రణాళిక (ఐహెచ్‌డీపీ)' అమలుకు ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.లక్ష కోట్లతో రాయలసీమను ప్రపంచ పోటీతత్వ కేంద్రంగా మార్చేందుకు ఉద్దేశించిన సమగ్ర ప్రణాళికను కాల పరిమితితో అమలు చేసేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఇటీవల ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో నీటి పారుదల అభివృద్ధి, నీటి భద్రత, రహదారుల అనుసంధానం, విలువ గొలుసు పోటీతత్వాన్ని సమన్వయం చేయడం ద్వారా రాయలసీమలో పండ్ల ఉత్పత్తుల నాణ్యత, ఎగుమతుల్లో పోటీతత్వం పెంచడం ద్వారా ఉద్యాన రైతుల ఆదాయాలు పెంచాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రూ.లక్ష కోట్ల ప్రణాళికలో రూ.40వేల కోట్లు ప్రభుత్వ పెట్టుబడులు, ప్రైవేట్ పెట్టుబడుల ద్వారా రూ.60వేల కోట్లు వెచ్చించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మొత్తంలో ఉద్యాన వనాలకు రూ.14,906కోట్లు, నీటిపారుదల సదుపాయాలకు రూ.20,884 కోట్లు, గ్రామీణ రహదార్ల అభివృద్ధి పనులకు రూ.4,562కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుతం రాయలసీమలో 8.41లక్షల హెక్టార్లలో 222 లక్షల టన్నుల ఉద్యాన పంటల ఉత్పత్తులు వస్తుండగా, దీన్ని 2030 నాటికి 14.41 లక్షల హెక్టార్లకు తీసుకెళ్లి, 435 లక్షల టన్నుల ఉత్పత్తులు సాధించాలని ఉద్యాన శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 9లక్షల ఉద్యోగాలు కల్పించవచ్చని అధికారులు నివేదించారు. నీటి పారుదల, మౌలిక వసతులు, శుద్ధి పరిశ్రమలు, ఎగుమతి వ్యవస్థలను ఏకీకృతం చేయడం ద్వారా కరువు పీడిత రాయలసీమ ప్రాంతాన్ని రాష్ట్రానికి స్థిరమైన వ్యవసాయ వృద్ధి చోదకంగా మార్చవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ప్రకాశం, మార్కాపురం సహా, రాయలసీమ జిల్లాల్లోని 303 మండలాల్లో 5,869 గ్రామాల్లో, 201 క్లస్టర్లలో మామిడి,తీపినారింజ, నిమ్మ, దానిమ్మ, జామ, అరటి, బొప్పాయి, ఆపిల్, అవకాడో, అంజూర, మిరియాలు వంటి ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచడం ఈ ప్రణాళికలో కీలకం. పంట కోత అనంతర సౌకర్యాలు, కోల్డ్ చైన్‌లు, గిడ్డంగుల అభివృద్ధిలో బహుళ జాతి కంపెనీల భాగస్వామ్యంతో మూడు దశల్లో ఈ ప్రణాళిక అమలు చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# 50 డిగ్రీలకు చేరనున్న ఉష్ణోగ్రత

**క్రైం కౌంటర్ న్యూస్ మే 20:** జనులారా జాగ్రత్త! గురువారం అత్యవసరమైతే తప్ప కాలు బయటపెట్టవద్దు! ఎక్కడి వాళ్లు అక్కడ... తమతమ ఇళ్లలో ఉండటమే మంచిది! ఎందుకంటారా... గురువారం రికార్డు స్థాయిలో ఎండలు మండిపోతాయని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. పశ్చిమ గోదావరి, పోలవరం జిల్లాల్లో పలుచోట్ల 50 డిగ్రీలు, అంతకంటే ఎక్కువ... గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, కోనసీమ, బాపట్ల, నంద్యాల తదితర జిల్లాల్లో 49 నుంచి 50 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపింది. 310 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 147 మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని వెల్లడించింది. దీనిపై మంగళవారం 'హీట్ వేవ్' బులెటిన్ జారీ చేసింది.

నేడు 45-47 డిగ్రీల ఉష్ణోగ్రతలు

కోస్తాంధ్రలో బుధవారం నుంచి తీవ్ర వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. శ్రీకాకుళం నుంచి ప్రకాశం జిల్లా వరకు 45-47 డిగ్రీలు... నెల్లూరు, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో 43-44... అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య జిల్లాల్లో 41-43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. అలాగే శ్రీకాకుళం, విజయనగరం, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లాల్లోని 71 మండలాల్లో వడగాడ్పులు ఉంటాయని హెచ్చరించింది. మరోవైపు రాయలసీమ, దక్షిణకోస్తా మీదుగా ఉన్న ఉపరితల ఆవర్తనం వరకు విస్తరించిన ద్రోణి ప్రభావంతో రాయలసీమలో చెదురుమదురుగా పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. "వడ గాడ్పుల తీవ్రత మరింత పెరుగుతుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వచ్చే ఆదివారం వరకు వడగాడ్పులు కొనసాగుతాయి" అని ఇస్రో వాతావరణ నిపుణుడు పేర్కొన్నారు. ఉదయం పది గంటల తరువాత ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించారు.మంగళవారంనాడు పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో అత్యధికంగా 45.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలోని 23 జిల్లాల్లోని 233 మండలాల్లో 41 డిగ్రీలపైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పల్నాడు, నెల్లూరు, ప్రకాశం, మార్కాపురం, కృష్ణా, తిరుపతి, నంద్యాల, బాపట్ల, ఎన్టీఆర్, విజయనగరం జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. నెల్లూరు జిల్లా గూడూరులో 44.9, కృష్ణా జిల్లా కంకిపాడులో 44.5, మార్కాపురం జిల్లా పెద్ద చర్లోపల్లిలో 44.2, ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో 44.1, బాపట్ల జిల్లా ఇంకొల్లులో 43.2, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లలో 43.1,



గుంటూరు జిల్లా పాంద్రపాడులో 43 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వాయువ్య భారతం నుంచి వేడి గాలులు కోస్తాంధ్ర, రాయలసీమ వరకు వీస్తుండడంతో వడగాడ్పులు వీచాయి.

అప్రమత్తంగా ఉండండి మున్సిపల్ శాఖ

రాష్ట్రంలోని తీరప్రాంత జిల్లాల్లో ఉష్ణోగ్రత లు మరింత పెరిగే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. మే 20 నుంచి 26 వరకు పట్టణ ప్రాంతాల్లో వడగాడ్పుల ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశమున్నందున పట్టణ, స్థానిక సం స్థలు అత్యవసర చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ముఖ్యంగా మధ్య, ఉత్తర కోస్తా జిల్లాల మున్సిపల్ కమిషనర్లకు మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి ప్రత్యేక సూచనలు చేశారు. ప్రాణనష్టం జరగకుండా చూడటంతోపాటు తా గునీరు, పారిశుధ్య సేవలు కొనసాగించాలని స్పష్టం చేశారు. వడగాల్పులపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రచారం చేయాలన్నారు. బస్టాండ్లు, మార్కెట్లు, కూలీల కూడళ్లు, ఆసుపత్రులు, పాఠశాలలు, అన్న క్యాంటీన్లు తదితర ప్రాంతాల్లో నీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. పారిశుధ్య కార్మికులు, అసంఘటిత కార్మికులు, వీధి వ్యాపారులు, నిరాశ్రయు లు, వృద్ధుల రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు.

# చమురు, సహజవాయువు నిక్షేపాల వెలికితీతకు కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ అనుమతులు



**క్రైం కౌంటర్ న్యూస్ మే 20:** కృష్ణా జిల్లాలో చమురు, సహజవాయువు నిక్షేపాల వెలికితీతకు కేంద్రం అనుమతి తెలిపింది. ఇక్కడి కాజ బ్లాక్‌లో 'వేదాంత' లిమిటెడ్ చేపట్టే చమురు, సహజవాయు వెలికితీత, అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ అనుమతులు జారీ చేసింది. ఓఎన్‌జీసీ డ్రిల్లింగ్ చేసి వదిలివేసిన కాజ బ్లాక్ ప్రాంతంలో ఇంధన నిక్షేపాలను వెలికితీసేందుకు ప్రభుత్వానికి వేదాంత సంస్థ దరఖాస్తు చేసుకుంది. కృష్ణా జిల్లాలోని మొవ్వ, గూడూరు, మచిలీపట్నం, పామర్రు పరిసర ప్రాంతాల్లో ఈ కాజ బ్లాక్ ఉంది. 'కాజ బ్లాక్ ఆన్‌షోర్ ఆయిల్ అండ్ గ్యాస్ డెవల్‌పమెంట్ అండ్ ప్రొడక్షన్' పేరుతో ఈ ప్రాజెక్టును వేదాంత చేపట్టనుంది. రూ. 650కోట్ల వ్యయంతో ప్రాజెక్టును అభివృద్ధి చేస్తుంది. ఇక్కడి నుంచి రోజుకు 30 వేల బ్యారెళ్ల చమురు, 30 మిలియన్ల మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ ఫీట్ల గ్యాస్‌ను ఉత్పత్తి చేయాలన్నది ఈ ప్రాజెక్టు లక్ష్యం. 114.93 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఈ ప్రాజెక్టు విస్తరిస్తుంది. మొత్తం ప్రాజెక్టుకు కావాల్సిన 90 హెక్టార్ల భూమి కేటాయింపునకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇంధన నిక్షేపాలను వెలికి తీసేందుకు మొత్తం 20 బావుల (డ్రిల్లింగ్)ను తవ్వడానికి వేదాంత అనుమతులు కోరగా, వాటి అన్నింటికీ అనుమతులు వచ్చాయి. హైడ్రో కార్బన్ ప్రాసెసింగ్ కోసం మొత్తం 10 వెల్ ప్యాడ్‌లను ఏర్పాటు చేయటానికి కూడా అనుమతులు వచ్చాయి.

ఈ వెల్‌ప్యాడ్‌ల నుంచి గ్యాస్ రవాణా కోసం ప్రత్యేక పైపులైన్లను వేస్తారు. వీటిని గెయిల్, మేఘా సంస్థల మెయిన్ హెడర్ పైపులైన్లకు అనుసంధానిస్తారు. చమురు, సహజవాయు నిక్షేపాలను వెలికితీయటానికి రోజుకు 1,000 కిలో లీటర్ల నీరు అవసరం అవుతుంది. ఈ నీటిని బోర్ల ద్వారా సేకరిస్తారు. భారీ ప్రాజెక్టు ఏర్పాటుతో వచ్చే కాలుష్య ప్రమాద నియంత్రణ కోసం రూ.33 కోట్లను వేదాంత ఖర్చు చేస్తుంది. వార్షిక నిర్వహణ ఖర్చు రూ.3.3 కోట్లుగా ఉంటుంది. మొత్తం ప్రాజెక్టు విస్తీర్ణంలో 29.7 హెక్టార్ల (33 శాతం)లో గ్రీన్‌బెల్ట్‌ను అభివృద్ధి చేస్తారు. బావులలో డ్రిల్లింగ్ ద్వారా వచ్చే వ్యర్థాలను మొబైల్ ఈటీపీ ప్లాంట్ ద్వారా శుద్ధి చేస్తారు. దీనిద్వారా రోజుకు 30 కేఎల్‌డీ వ్యర్థ జలాలు వస్తాయి. శుద్ధి చేసిన నీటిని తిరిగి డ్రిల్లింగ్ కార్యకలాపాలకు వినియోగిస్తారు. ఈ ప్రాజెక్టు వెలువడే కాలుష్య నియంత్రణ చర్యలకు కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ బడ్జెట్ కేటాయింపులు జరిపేలా చర్యలు తీసుకుంది. ఇక కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద చుట్టుపక్కల గ్రామాల కోసం హాస్పిటల్ ఏర్పాటు, అంబులెన్స్ సేవల కోసం వేదాంత సంస్థ రూ. 10 కోట్లను కేటాయించనుంది.

# అభినయ్ దర్శన్ బండారం బట్టబయలు

**క్రైం కౌంటర్ న్యూస్ మే 20:** "ఏజెన్సీ విడిచి వెళ్లిపోవాలంటూ నన్ను బెదిరిస్తున్నారు. ఇప్పుడు నాపై మతోన్మాదులు ఏకంగా దాడి చేశారు" అంటూ క్రైస్తవ మత ప్రచారకుడిగా చెప్పుకొనే వ్యక్తి ఆడిన డ్రామా బట్టబయలైంది. కేవలం క్రైస్తవుల సానుభూతి కోసం తనపై తానే దాడి చేయించుకుని నాటకమాడినట్లు వెల్లడైంది. కడప నగరానికి చెందిన అభినయ్ దర్శన్ 'భరోసా' పార్టీ అధినేతగా, క్రైస్తవ మతప్రచారకుడిగా చెప్పుకొంటూ విశాఖ గిరిజన ప్రాంతంలో పాదయాత్ర చేస్తున్నారు. సోమవారం తనపై దాడి జరిగిందంటూ ఒక్కసారిగా హల్‌చల్ సృష్టించారు. ఆ వీడియోను సోషల్ మీడియాలో పెట్టి తెగ తిప్పారు. వివరాల్లోకి వెళితే... అభినయ్ దర్శన్ ఈ ఏడాది జనవరిలో అరకు లోయలో క్రైస్తవులతో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. మార్చిలో కాకినాడలో క్రైస్తవుల సమక్షంలో 'భరోసా' పార్టీని ఏర్పాటు చేశారు. నెల రోజులుగా పాడేరు నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. 16 రోజులుగా గూడెంకొత్తవీధి మండలం మొండిగెడ్డ పంచాయతీ నీరుతోటపాలెంలోనే ఉంటున్నారు. తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని, ఏజెన్సీ విడిచి వెళ్లిపోవాలని హెచ్చరిస్తున్నారని 10 రోజుల క్రితం సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. సోమవారం గ్రామం నుంచి కారులో జర్రెల వైపు వెళ్తుండగా దుండగులు అడ్డగించి తనపై హత్యాయ త్నం చేశారని చింతపల్లి ఆస్పత్రిలో చేరారు. దాడి వీడియోను పోస్టు చేసి.. 'భరోసా పార్టీ అధినేత అభిన య్‌పై మతోన్మాదుల దాడి' అంటూ ప్రచారం చేశారు. ఈ ఘటనపై చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా పర్యవేక్షణలో దర్యాప్తు ప్రారంభించారు. తొలుత గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారనే కోణంలో విచారణ మొదలు పెట్టారు. సాంకేతిక ఆధారాలు పరిశీలించి, అనుచరులను ప్రశ్నించడంతో గుట్టరట్టయింది. అభినయ్ తనపై తానే దాడి చేయించుకున్నట్టు ఆధారా లు లభించాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం... తనపై దాడికి అభినయ్ ముగ్గురు వ్యక్తులను నియమించుకున్నారు. ఏ విధంగా? ఏ సమయంలో, ఎక్క డ దాడి చేయాలి? అనే సమాచారాన్ని, సూచనలను వాట్సాప్ వాయిస్ మెసేజ్‌లో వారికి పంపించారు. దాడి సమయంలో కారులో అభినయ్‌తోపాటు ముగ్గు రు అనుచరులు ఉన్నారు. దాడి ఘటనను వీరే మొబైల్‌లో చిత్రీకరించారు. ఆ దృశ్యాలను ఇన్‌స్టాతోపాటు సోషల్ మీడియా ఖాతాల్లో పోస్ట్ చేశారు. దీనికి సంబంధించిన వాయిస్ మెసేజ్‌లతోపాటు అన్ని ఆధారాలను పోలీసులు సేకరించారు. క్రైస్తవులు, గిరిజనుల నుంచి సానుభూతి పొందేందుకే అభినయ్ ప్రణాళికతో దాడి చేయించుకున్నట్టు నిర్ధారించారు. అభినయ్‌తోపాటు ఆయన అనుచరులపై కేసు నమోదు చేసేందుకు పోలీసులు చర్యలు ప్రారంభించారు.



# సినిమా



## ఎస్వీ రంగారావు జీవితంలో ఇంత జరిగిందా..!

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన మహానటుడు ఎస్వీ రంగారావు. ఆయన మరణించి అర్ధ శతాబ్దం గడిచినా, ఆయన చేసిన పాత్రలు, చూపిన నటన నేటికీ సినీ అభిమానుల మదిలో నిలిచి ఉన్నాయి. పాత్రలో జీవించే నటుడిగా పేరుగాంచిన ఎస్వీఆర్, తన కెరీర్‌లో ఎన్నో అద్భుతమైన పాత్రలను పోషించారు. నర్తనశాల చిత్రంలోని కీచకుడి పాత్రకు జకార్తాలో జరిగిన ఆఫ్రో ఏషియన్ సినిమా ప్రదర్శనలో ఉత్తమ నటుడి అంతర్జాతీయ అవార్డును అందుకున్న ఏకైక భారతీయ నటుడిగా పేరు తెచ్చుకున్నారు. ఎస్వీఆర్ కేవలం హీరోలతో సమానమైన ప్రాధాన్యత ఉన్న పాత్రలను మాత్రమే ఎంచుకునేవారు. ఆయన కోసం దర్శకులు ప్రత్యేకంగా పాత్రలను, రచయితలు భారీ డైలాగులను రాసేవారు. షావుకారు సినిమాతో సున్నపు రంగడు పాత్రలో మెప్పించిన ఎస్వీఆర్, ఆ తర్వాత జానపద, పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో అద్భుతమైన నటనను ప్రదర్శించారు. 1950ల నుంచి 1970ల వరకు తెలుగు, తమిళ భాషల్లో ఆయన లేని సినిమాను ఊహించడం కష్టంగా ఉండేది. శివాజీ గణేషన్ వంటి నటులు కూడా ఎస్వీఆర్ తో నటించేటప్పుడు అప్రమత్తంగా ఉండేవారంటే ఆయన నటన స్థాయిని అర్థం చేసుకోవచ్చు.అయితే, ఆయన వ్యక్తిగత జీవితం అనేక సవాళ్లతో నిండి ఉండేది. తన మనసుకు నచ్చిన రీతిలో వ్యవహరించే చిన్నపిల్లవాడి మనస్తత్వం ఆయనది. కోపం త్వరగా వచ్చి, అంతే త్వరగా చల్లారే స్వభావం. ఈ పరిస్థితులన్నీ ఇంట్లో ఘర్షణ వాతావరణాన్ని సృష్టించాయి. ఈ వ్యక్తిగత సమస్యలు, అలవాట్లు ఆయన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపాయి. ఒకసారి హైదరాబాద్‌లో షూటింగ్‌లో ఉండగా గుండెపోటు రావడంతో ఉస్మానియా హాస్పిటల్‌లో చికిత్స చేయించుకున్నారు. విశ్రాంతి తీసుకోవాలని, మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని వైద్యులు సూచించినా, ఎస్వీఆర్ వాటిని పాటించలేదు. తన అలవాట్లను, షూటింగ్‌లను వదులుకోలేదు. ముఖ్యంగా, యశోద కృష్ణ సినిమాలో కంసుడి పాత్రను వదులుకోవడానికి ఆయన అంగీకరించలేదు. అనారోగ్యాన్ని పక్కనపెట్టి, నిర్మాతలను ఒప్పించి మరీ ఆ పాత్రను పోషించారు. సినిమా అయ్యాక అమెరికా వెళ్లి బైపాస్ సర్జరీ చేయించుకోవాలని పిల్లలు ఎంత ఒత్తిడి తెచ్చినా, యశోద కృష్ణ పూర్తయ్యాక వెళ్తానని వారిని ఒప్పించారు.1974 జులై 18వ తేదీన ఆయన ఇంట్లోనే ఉన్నారు. మధ్యాహ్నం భోజనం చేసి విశ్రాంతి తీసుకున్నారు. సాయంత్రం 4:30 గంటల సమయంలో నిద్రలేవగా, ఇంట్లో ఏదో గొడవ.. ఎస్వీ రంగారావు గారు మద్యం సీసాతో బాత్‌రూమ్‌లోకి వెళ్లారు. మద్యం పూర్తిగా సేవించిన తర్వాత తూలుకుంటూ బయటకు వచ్చి దుస్తులు ధరిస్తుండగా తూలి మంచంపై పడిపోయారు. ఆయన మరణవార్త తెలియగానే రామానాయుడు, వి. మధుసూదనరావు వంటి సినీ ప్రముఖులు రంగారావు ఇంటికి చేరుకున్నారు. అయితే, మొదట్లో సతీమణి లీలావతి పార్థివ దేహాన్ని ఎవరినీ చూడనివ్వలేదు. జాతకాలు, పూజలు, వ్రతాలు నమ్మే ఆమె, తన గురువు మరణించిన వ్యక్తిని బతికించగలరని నమ్మింది. గురువు పాండిచ్చేరిలో ఉండటంతో, ఆయన వస్తే తన భర్త బతుకుతాడనే పిచ్చి భ్రమలో ఉండి, కనీసం శవాన్ని చూడటానికి కూడా అనుమతిని ఇవ్వలేదట. చివరికి గురువు ఫోన్‌లో దొరకకపోవడంతో చేసేదేమీ లేక పార్థివ దేహాన్ని మేడపై నుంచి కిందకు తెచ్చి ఇంటి ముందున్న వసారాలో ఉంచడానికి అంగీకరించారట. చెన్నైలోని కన్నిమ్మపేట శ్మశానవాటికలో రంగారావు గారి అంత్యక్రియలు జరిగాయి. తమిళ నటుడు శివాజీ గణేషన్, హీరోయిన్ వాణిశ్రీ వంటి అనేక మంది సినీ ప్రముఖులు ఆయన అంతిమ దర్శనం కోసం బారులు తీరారు.



## పరగడుపున 'ఈ నీరు' తాగితే శరీరమంతా ఏసీలా చల్లబడుతుంది!

ఖరీదైన ఎనర్జీ డ్రింక్స్, జ్యూస్‌లతో పనిలేకుండా కేవలం రూ. 10 బడ్జెట్‌తోనే మీ ఆరోగ్యాన్ని కాపాడుకునే సూపర్ సమ్మర్ హ్యాక్ ఇది. సోంపులో ఉండే చలవ చేసే గుణాలు, ఎండుద్రాక్షలో ఉండే ఐరన్, పొటాషియం వంటి పోషకాలు శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడతాయి. మరి ఈ హెల్తీ డ్రింక్‌ను ఎలా తయారు చేసుకోవాలి? ఎవరెవరు దీనిని తాగకూడదో ఇప్పుడు వివరంగా చూద్దాం... శరీరం చల్లబడి ఎసిడిటీ మాయం వేసవిలో కడుపునొప్పి, గుండెల్లో మంట, ఎసిడిటీ సర్వసాధారణం. సోంపు గింజలలోని సహజసిద్ధమైన చల్లదనం కడుపులోని అధిక ఆమ్లాన్ని తగ్గిస్తుంది. ఎండుద్రాక్ష శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. ఈ రెండింటి కలయిక వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు, అల్సర్లు వేగంగా తగ్గుముఖం పడతాయి.

2. మలబద్ధకం నివారణ.. రక్తం శుద్ధి ఎండుద్రాక్షలో పీచుపదార్థం, సోంపులో జీర్ణ ఎంజైమ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ప్రేగుల కదలికలను సులువుగా మార్చి ఉదయమే కడుపు సాఫీగా అయ్యేలా చేస్తాయి. అంతేకాకుండా, ఇది రక్తంలోని మలినాలను తొలగించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది. దీనివల్ల ముఖంపై మొటిమలు, మచ్చలు తగ్గి చర్మం సహజంగా మెరుస్తుంది.

3. డీహైడ్రేషన్ నుండి రక్షణ వేసవిలో విపరీతంగా చెమట పట్టడం వల్ల శరీరం నుండి నీటితో పాటు సోడియం, పొటాషియం వంటి లవణాలు కోల్పోతాము. ఎండుద్రాక్షలో పొటాషియం, ఐరన్ మరియు సోంపులో మెగ్నీషియం ఉండటం వల్ల ఈ నీరు శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను పునరుద్ధరిస్తుంది. దీనివల్ల ఎండదెబ్బ తగలకుండా ఉండి.. అలసట, తలనొప్పి, కాలు నొప్పులు రావు.

4. బరువు తగ్గడానికి సహాయపడుతుంది సోంపు గింజలు మీ శరీర జీవక్రియను పెంచుతాయి. ఇది కడుపు నిండిన అనుభూతిని ఇవ్వడం వల్ల పదేపదే జంక్ ఫుడ్ తినాలనే కోరిక తగ్గుతుంది. ఉదయాన్నే పరగడుపున ఈ నీటిని తాగి, ఒక 30 నిమిషాలు వాకింగ్ చేస్తే నెలలో సులభంగా 2 కిలోల వరకు బరువు తగ్గొచ్చు.

తయారు చేసుకునే విధానం

ఒక గ్లాసు ప్యూర్ వాటర్‌లో 10 నుండి 15 నల్ల ఎండుద్రాక్షలను, ఒక టేబుల్ స్పూన్ సోంపు గింజలను వేసి రాత్రంతా నానబెట్టండి.

ఉదయాన్నే నిద్రలేవగానే ఆ నీటిని వడకట్టి పరగడుపున తాగాలి.

నానిన ఎండుద్రాక్షలను, సోంపును పారేయకుండా నమిలి తినేయడం వల్ల పూర్తి



ఫైబర్ శరీరానికి అందుతుంది.

గమనిక: ఈ నీటిని ఫ్రిజ్‌లో పెట్టకూడదు, తాజాగా ఉన్నప్పుడే తాగాలి. ఇందులో ఉప్పు లేదా అదనపు చక్కెర కలపకూడదు.

ఎవరు తాగకూడదు? డయాబెటిస్ ఉన్నవారు: రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు దీనిని తాగే ముందు వైద్యులను సంప్రదించాలి. ఎందుకంటే ఎండుద్రాక్షలో సహజ సిద్ధమైన గ్లూకోజ్ ఉంటుంది.

విరేచనాలు ఉంటే: మీకు ఇప్పటికే మోషన్స్ లేదా విరేచనాలు అవుతుంటే.. రెండు రోజుల పాటు ఈ నీటిని తాగడం ఆపేయాలి. రోజుకు ఒక గ్లాసు మాత్రమే తాగాలి, అంతకంటే ఎక్కువ తాగితే కడుపు ఉబ్బరానికి దారితీయవచ్చు.

మార్కెట్లో దొరికే కెమికల్ ఎనర్జీ డ్రింక్స్‌కు బదులుగా, కేవలం పది రూపాయల వంటింటి వస్తువులతో ఈ వేసవిలో మూడు నెలల పాటు 'కిస్మిస్-సోంపు నీరు' తాగడం అలవాటు చేసుకోండి. ఇది మీ కడుపును చల్లగా ఉంచడమే కాకుండా పూర్తి ఆరోగ్యాన్ని మీ చేతుల్లో పెడుతుంది.

గమనిక: ఈ కథనంలోని అంశాలు అంతర్జాలంలో అందుబాటులో ఉన్న సమాచారం, ఆయుర్వేద నిపుణుల సలహాల ఆధారంగా కేవలం మీ అవగాహన కోసం అందించబడ్డాయి. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుని సంప్రదించడం శ్రేయస్కరం.

## ఎండుద్రాక్ష, పాలు, కేవలం నెలరోజులు ఇలా తినండి.



ఎండుద్రాక్షను నీటిలోనే కాకుండా, రాత్రంతా పాలలో నానబెట్టి ఉదయాన్నే తీసుకోవడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. పాలు, ఎండుద్రాక్షల కలయిక వల్ల శరీరానికి కాల్షియం, ప్రోటీన్, ఐరన్, ఫైబర్ పుష్కలంగా అందుతాయి. ఇది ఎముకలను బలోపేతం చేసి మహిళల్లో బోలు ఎముకల వ్యాధిని నివారిస్తుంది. అలాగే, రక్తహీనత, మలబద్ధకం, అధిక రక్తపోటు వంటి సమస్యలను నియంత్రించడంలో సహాయపడుతుంది. పూర్తి ప్రయోజనాలేంటో ఇప్పుడు చూద్దాం..ఎముకల బలానికి అమృతం:

పాలు, ఎండుద్రాక్ష రెండింటిలోనూ కాల్షియం, ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఎముకలు బలహీనంగా ఉన్నవారు లేదా కీళ్ల నొప్పులతో బాధపడేవారు ఒక నెల పాటు పాలలో నానబెట్టిన ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవాలి. ఇది మహిళల్లో వచ్చే బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని సమర్థవంతంగా నివారిస్తుంది.

రక్తహీనత, రక్తపోటుకు చెక్:

ఎండుద్రాక్షలో ఐరన్, పొటాషియం కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. రాత్రంతా పాలలో నానబెట్టడం వల్ల ఇందులోని పోషకాలను శరీరం త్వరగా గ్రహిస్తుంది. కేవలం నెల రోజుల పాటు దీనిని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో రక్తం పెరిగి రక్తహీనత తగ్గుతుంది. అలాగే, ఇందులోని పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

జీర్ణక్రియ మెరుగుపడుతుంది:

ఎండుద్రాక్షలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. పాలలో నానబెట్టడం వల్ల ఇవి మరింత మృదువుగా మారి, పేగులకు అంటుకోకుండా మలబద్ధకం సమస్యను దూరం చేస్తాయి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో వీటిని తినడం వల్ల పొట్టలోని మంచి బ్యాక్టీరియా (+బ్ ధీుఖ్వివతీఱు) మెరుగై, జీర్ణక్రియ రేటు పెరుగుతుంది.

గుండె ఆరోగ్యం, అందమైన చర్మం:

ఎండుద్రాక్షలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే, ఇందులోని ముఖ్యమైన నూనెలు చర్మం పొడిబారడం, మొటిమలు, హైపర్ పిగ్మెంటేషన్ వంటి చర్మ సమస్యలను నయం చేసి ముఖాన్ని కాంతివంతంగా మారుస్తాయి. అధిక ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఈ మిశ్రమం ఎక్కువ సమయం కడుపు నిండుగా ఉంచుతుంది. ఫలితంగా బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది బాగా పనిచేస్తుంది. కేవలం ఒక నెల పాటు ఈ నియమాన్ని పాటిస్తే మీ ఆరోగ్యంలో ఊహించని మార్పులను గమనించవచ్చు.

## మరి ఆ ఇద్దరి ఎంపికలో అసలు మతలబు ఏంటి?

ఆఫ్ఘనిస్తాన్‌తో స్వదేశంలో జరగబోయే మూడు వన్డేల సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మంగళవారం రాత్రి జట్టును ప్రకటించింది. యువ సంచలనం శుభ్‌మన్ గిల్ సారథ్యంలో, శ్రేయస్ అయ్యర్ వైస్ కెప్టెన్‌గా సరికొత్త వ్యూహాలతో బరిలోకి దిగుతున్న ఈ జట్టు ఎంపిక ఇప్పుడు పెద్ద వివాదానికి దారితీసింది. 2027 వన్డే ప్రపంచకప్ లక్ష్యంగా కొత్త ప్రయోగాలకు తెరలేపామని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ చెబుతున్నప్పటికీ, కొందరు ఆటగాళ్ల పట్ల అనుసరించిన వైఖరి చూస్తుంటే సెలెక్షన్ కమిటీలో అంతర్గత రాజకీయం నడుస్తోందా అనే అనుమానాలు బలపడుతున్నాయి. ఫామ్‌లో ఉన్న సీనియర్లను, దేశీవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్న ఆటగాళ్లను కాదని కొందరిని పక్కనబెట్టడం క్రికెట్ వర్గాల్లో కలకలం రేపుతోంది. ముఖ్యంగా భారత జట్టులో చోటు దక్కించుకోవడానికి వంద శాతం అర్హత ఉన్న ఆ నలుగురు క్రికెటర్ల పరిస్థితి ఇప్పుడు అభిమానులను సైతం కలచివేస్తోంది.అక్షర్ పటేల్‌పై వేటు.. కొత్త ప్రయోగాల వెనుక ఆంతర్యమేమిటి..?

భారత జట్టు నమ్మకమైన ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను ఈ సిరీస్ నుంచి అకస్మాత్తుగా తప్పించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అతని స్థానంలో విదర్భ తరపున దేశీవాళీ క్రికెట్‌లో రాణిస్తున్న హర్ష్ దూబేకు సెలెక్టర్లు అవకాశం కల్పించారు. హర్ష్ దూబే ఇప్పటివరకు 30 లిస్ట్-ఏ మ్యాచ్‌లలో 31 వికెట్లు తీసి, బ్యాటింగ్‌లో రెండు అర్ధసెంచరీలతో 296 పరుగులు చేశాడు. అతని రికార్డు బాగానే ఉన్నప్పటికీ, అనుభవజ్ఞుడైన అక్షర్‌ను తప్పించాల్సిన అవసరం ఏమొచ్చిందనేది మింగుడుపడటం లేదు. రాబోయే ప్రపంచకప్ కోసం ప్రత్యామ్నాయాలను పరిశీలించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అగార్కర్ సమర్థించుకుంటున్నా, అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా రాణిస్తున్న అక్షర్‌ను ఇలా పక్కనబెట్టడం చర్చనీయాంశంగా మారింది.మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిపై మళ్లీ నిర్లక్ష్యం..

ఇటీవలి కాలంలో అద్భుతమైన బౌలింగ్‌తో ప్రత్యర్థులను వణికించిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి సైతం ఈ వన్డే జట్టులో చోటు దక్కలేదు. భారత్ తరపున ఆడిన గత 4 ఇన్నింగ్స్‌ల్లోనే 10 వికెట్లు పడగొట్టి సత్తా చాటిన ఈ స్పిన్నర్‌ను గాయాలు, ఫామ్ నెపంతో దూరం పెట్టారు. ప్రస్తుతం జరుగుతున్న లీగ్ మ్యాచ్‌ల్లోనూ వరుణ్ అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నప్పటికీ, సెలెక్టర్లు అతని ప్రతిభను గుర్తించకపోవడం వెనుక బలమైన శక్తులు పనిచేశాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

పర్పుల్ క్యాప్ వీరుడు భువనేశ్వర్ కుమార్‌కు ఘోర అన్యాయం..

ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో సంచలన బౌలింగ్‌తో పర్పుల్ క్యాప్‌ను తనవద్దే ఉ




ంచుకున్న సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌కు మరోసారి మొండిచేయి ఎదురైంది. ఈ సీజన్‌లో 13 ఇన్నింగ్స్‌లలో ఏకంగా 24 వికెట్లు పడగొట్టి టాప్ వికెట్ టేకర్‌గా దూసుకుపోతున్న భువీని పరిమిత ఓవర్ల క్రికెట్‌లోకి తిరిగి తీసుకుంటారని అందరూ భావించారు. స్వింగ్ బౌలింగ్‌తో పవర్‌ప్లేలో వికెట్లు తీయగల సమర్థుడైన భువనేశ్వర్‌ను వైట్ బాల్ క్రికెట్ నుంచి పూర్తిగా దూరం పెట్టాలనే సెలెక్టర్ల మొండి వైఖరి నెటిజన్ల ఆగ్రహానికి కారణమవుతోంది.పరుగుల యంత్రం రజత్ పాటిదార్‌ను తొక్కేస్తున్నారా?

మిడిల్ ఓవర్లలో దంచి కొట్టే బ్యాటర్ రజత్ పాటిదార్‌ను కూడా సెలెక్టర్లు పూర్తిగా విస్మరించారు. దేశీవాళీ క్రికెట్‌లో 67 లిస్ట్-ఏ మ్యాచ్‌లలో 4 శతకాలు, 13 అర్ధశతకాలతో 2,278 పరుగులు చేసిన ఘనమైన రికార్డు పాటిదార్ సొంతం. దీనికి తోడు ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌లలోనూ తన బ్యాట్‌తో పరుగుల సునామీ సృష్టిస్తున్నాడు. ఇంతకంటే ఒక బ్యాటర్ జట్టులోకి రావడానికి ఇంకేం నిరూపించుకోవాలో సెలెక్టర్లకే తెలియాలి. స్థిరమైన ఫామ్‌లో ఉన్న ఇలాంటి ఆటగాడిని పక్కనబెట్టడం వెనుక సెలెక్షన్ పాలిటిక్స్ స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శకులు మండిపడుతున్నారు.భవిష్యత్తు అవసరాల పేరుతో ప్రతిభ గల ఆటగాళ్లను బలిపశువులను చేయడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆఫ్ఘనిస్తాన్‌తో సిరీస్‌లో ఈ నలుగురు ఆటగాళ్లకు అవకాశం ఇచ్చి ఉంటే వారి కెరీర్‌కు ఎంతో ప్లస్ అయ్యేది. ఇప్పటికైనా సెలెక్షన్ కమిటీ ఇలాంటి పక్షపాత ధోరణులను వీడి, ఆటగాళ్ల ఫామ్‌ను, అర్హతను మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటే భారత క్రికెట్‌కు మేలు జరుగుతుందని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.